తెలంగాణ తల్లి

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :296 శనివారం, ఫిబ్రవరి 21, 2026, పేజీలు -20 వెల :5/-

## ఏసీబీకి వలలో కోర్టు సిబ్బంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. రూ. 5వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడిన ముగ్గురు కోర్టు సిబ్బంది. పాలకుర్తి సాయి చరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీతలు పట్టుబడ్డారు. సర్టిఫైడ్ కాఫీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా సిహెచ్ గోపాలరావు న్యాయవాది (అమరావతి) ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

## ట్రంప్ నిర్ణయాల పై విమర్శలు

### ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల పై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ - మిగతా2లో

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

**మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ**

**ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి**

**హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం**


**ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ - మిగతా2లో

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ పై రకరకాల వ్యాఖ్యానాలు

### కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు అభినందించిన శశిథరూర్




తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీని పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ - మిగతా2లో

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### మత్స్యావతార అలంకారంలో నారసింహుడు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మహిమాన్విత యాదగిరిగుట్ట పై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి - మిగతా2లో

## డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్ లోని ఓ మార్బుల్ - మిగతా2లో




## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. కాగా, - మిగతా2లో






2లో

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

## హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను - మిగతా2లో

## అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు

### తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎమ్మెల్యే

**'రెడ్డి', 'రావు' ఎవరైనా తమ వద్దకే రావాలన్న అక్బరుద్దీన్ ఒవైసీ**

**అక్బరుద్దీన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపాటు**

**ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులు ఏకమవుతున్నారన్న రాకేశ్ రెడ్డి**

12లో



## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

### దేశప్రతిష్టను దిగజార్చే చర్య అన్న బిజెపి




తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో శుక్రవారం నాడు అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి వీరంగం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, - మిగతా2లో

## అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం.. పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతానని కరాటే కళ్యాణి స్పష్టీకరించారు. హిందూ దేవుళ్లనే కాకుండా.. భారతదేశ ఔన్నత్యాన్ని - మిగతా2లో

## ట్రంప్ నిర్ణయాల పై విమర్శల

-మొదటిపేజీ తరువాయి

యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో–పసిఫిక్ లక్ష్యాలను దెబ్బ తీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభి ప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమ నార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ పై రకరకాల వ్యాఖ్యానాలు

-మొదటిపేజీ తరువాయి

పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనస మూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి.ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అమీన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొను గోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్‌ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

-మొదటిపేజీ తరువాయి

ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్ తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచం లోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనల ను ప్రస్తావిస్తూ కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్–స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. యువతను ఏఐ – ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

-మొదటిపేజీ తరువాయి

స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి

వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత, చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ.4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలుచేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

హిందూ దేవుళ్లనే కాకుండా భారతదేశ ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా తెలుగు యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేశ్ వ్యాఖ్యలు చేశారని ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్వేశ్ లాంటి వారిని ఉపేక్షించకూడదని హెచ్చరించారు. ఫాలోవర్స్ ఉంటే ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుందని అనుకుంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. హిందూ దేవుళ్లను కించపరిచినందుకే అన్వేశ్‌పై కేసు పెట్టామని.. తమ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని కరాటే కల్యాణి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. అన్వేశ్ జీరోకు వచ్చారని.. ఎక్కడ స్టార్ట్ అయ్యారో.. అక్కడికే రావాలన్నది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. అన్వేశ్‌లో మేకపోతు గాంభీర్యం కనిపిస్తోందని విమర్శించారు. యూట్యూబ్ పోతే పుడ్డు లేదన్న భయం అతనికి పట్టుకుందని కరాటే కల్యాణి ఎద్దేవా చేశారు. ఇన్‌స్టాగ్రామ్ బ్యాన్ అయ్యాక బుర్ర లేకుండా అతను మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అన్వేశ్ మానసిక స్థితి కూడా బాగోలేదని చెప్పుకొచ్చారు. అన్వేశ్ పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు తన పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. అన్వేశ్‌ను భారతదేశం రప్పించడమే తమ లక్ష్యమని కరాటే కల్యాణి పేర్కొన్నారు.

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

-మొదటిపేజీ తరువాయి

ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, కొందరు గుంపుగా వేదిక వద్దకు చేరి చొక్కాలు విప్పి గాలిలో ఊపుతూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పలువురిని నిర్బంధంలోకి తీసుకున్నామని, భారత్ మండపంలోకి ఈ గ్రూప్ ఎలా ప్రవేశించిందనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాస్‌తో లోపలకు ప్రవేశించారా, క్యూఆర్ కోడ్‌తో లోపలకు వచ్చారా అనేది ఆరా తీస్తున్నారు. ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనను బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఖండించారు. కాంగ్రెస్ చర్య దేశానికి సిగ్గుచేటని, చేసిన పనికి కాంగ్రెస్ సిగ్గుపడాలని అన్నారు. 'ఇది నేషనల్ షేమ్. టెక్నాలజీలో నాయకత్వం, ఇన్నొవేషన్‌కు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు భారత్ అతిథ్యం ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది' అని అమిత్ మాలవీయ తప్పుపట్టారు. గ్లోబల్ టెక్నాలజీ పవర్‌హౌస్‌గా నిలిచేందుకు భారత్ కృషి చేస్తుంటే ఇలాంటి దుశ్చర్యలు దేశప్రయోజనాలకు భంగకరమని అన్నారు.

# ముత్యంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

- చివరకు న్యాయమే గెలిచిందన్న గ్రామస్తులు
- బాధ్యులపై కఠిన చర్యల కోసం డిమాండ్
- అధికారులు చేయలే, అడ్వకేట్ చేశారు

కామారెడ్డి ,ఫిబ్రవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను అధికారులు కూల్చివేయడం ద్వారా గ్రామంలో న్యాయం గెలిచిందన్న భావన వ్యక్తమవుతోంది. అక్రమ కట్టడాన్ని రాజకీయ పలుకుబడితో కట్టడంతో అధికారులు సైతం వెనుకంజ వేశారు అయినప్పటికీ హైకోర్టు అడ్వకేట్ ముందుకు వచ్చి పోలీసులు అధికారులతో కలిసి అక్రమ కట్టడని కూల్చివేయించారు. అక్రమ కట్టడం వెనుక మాజీ ఉప సర్పంచ్ ముత్తగారి శిరీష్ గౌడ్ తన భార్య ముత్తగారి రోజా పేరుపై రిజిస్టర్ చేసి నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ హై కోర్టు తుది ఆదేశాల మేరకు ఈ కూల్చివేత పై చర్యలు చేపట్టారు.

పాఠశాల స్థలం అక్రమన పై గ్రామస్తుల ఆగ్రహం

గ్రామస్తుల కథనం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సర్వేనెంబర్ 638/ ఎ /1, 638 /ఎ/ 2,638/ ఎ ఏ లో రెండు ఎకరాల 11 గుంటల స్థలం సుమారు రెండు కోట్ల వరకు విలువచేసే స్థలాన్ని గత ప్రభుత్వ కాలంలో ఉప సర్పంచ్‌గా ఉన్న శిరీష్ గౌడ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆక్రమించారు. ఆ స్థలాన్ని తన భార్య రోజా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి, అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించారు. నిర్మాణం ప్రారంభ దశలోనే గ్రామస్తులు ఈ విషయాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులతా కలిసి కోర్టును ఆశ్రయించి గ్రామస్తులు న్యాయపోరాటానికి దిగారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు, పిల్లల భవిష్యత్తు కోసం గ్రామస్తులు కలిసి తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు ప్రారంభంలోనే నిర్మాణాన్ని యథాస్థితిలో నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా రాజకీయ పలుకుబడితో అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని నీర్మాణాన్ని పూర్తి చేసి, షాపులు, గదులను అద్దెకు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు.

హై కోర్టు తుది ఆదేశాలు జేసీబీతో కూల్చివేత

సుమారు నాలుగు నుంచి ఐదేళ్ల పాటు కేసు విచారణ కొనసాగిన అనంతరం, హై కోర్టు స్పష్టమైన తుది తీర్పు ఇచ్చింది. ఆక్రమిత కట్టడాలను పూర్తిగా కూల్చివేసి, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పాఠశాలకు అప్పగించాలని ఆదేశించింది. అధికారులు ఆలస్యం చేయడంతో, హై కోర్టు అడ్వకేట్ సరళ మహేందర్




ముత్యంపేటకు చేరుకొని దోమకొండ ఎస్సై ప్రభాకర్ భద్రతతో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఎంపీడీవో ప్రవీణ్ ఎమ్మార్వో సుధాకర్ ల సమక్షంలో జేసీబీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారికంగా పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు. ఈ అక్రమ నిర్మాణంపై గతంలో వార్తా కవరేజ్ చేసిన జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం కూడా తీవ్ర వివాదానికి కారణమైంది. నిజాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టులను భయపెట్టేందుకు కేసులు పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పిల్లల భవిష్యత్తు కోసమే.

పాఠశాల భూమిని కాపాడటం కోసం మేము ఎన్నో సంవత్సరాలు పోరాడాం. చివరకు న్యాయం జరిగింది. ఇది గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం” అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇకపై ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే శిరీష్ గౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని, ఈ ఘటన ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల బాధ్యతను మరోసారి గుర్తు చేసింది. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కఠిన పర్యవేక్షణ, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముత్యంపేట ఘటన న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందనీ చెప్పాలి.

# జహీరాబాద్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు





- నేటి తరం యువతకు శివాజీ మహారాజ్ ఆదర్శం
- కాషాయ మాయంగా జహీరాబాద్

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి), ఫిబ్రవరి 20

జహీరాబాద్ లో గురువారం జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ యొక్క జయంతిని పురస్కరించుకొని ఉత్సవాల్లో జహీరాబాద్ ముఖ్య నేతలు, హిందూ సంఘాల పెద్దలు,శివాజీ సేన యూత్, మరియు శివసేన యూత్, ఆర్ఎస్ఎస్ సంఘ్ కర్తలు, బజరంగ్ దళ్ మరియు చుట్టూ ప్రక్క గ్రామాల యువత,పెద్దలు మహిళలు,పిల్లలు అందరూ పాల్గొని ఎంతో ఆనందంతో ఆయన విగ్రహానికి పూజాలు చేసి ఆశీర్వాదలు తీసుకోవడం జరిగింది. అనంతరం హిందూ సంఘాల నాయకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి కొన్ని విషయాలను గుర్తు చేసారు. ధైర్యానికి, దేశ భక్తికి దైవ భక్తికి, ధీరత్వానికి మరోపేరు అని, నవతరానికి ఒక స్ఫూర్తిలాగా ఆయన భారత దేశ చరిత్రలోనే అత్యంత ప్రసిద్ధమైన యోధుడు, రణనీతి నిపుణుడు, న్యాయవంతమైన పరిపాలకుడు. ఆయన జీవితం త్యాగం, ధైర్యం, న్యాయం, స్వతంత్ర ఆంక్షాకు ప్రతీక అని గుర్తు చేసారు. అనంతరం హిందూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ విజయవంతంగా అత్యంత వైభవంగా నిర్వయించడం జరిగింది.

# జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా తాటిపాముల శ్రీనివాస్ ఎన్నిక

- శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ఫోటోగ్రాఫర్స్...

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపెల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తాటిపాముల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘానికి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీణవంక మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎదురుగా సోనీ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా, వీడియో గ్రాఫర్ గా మంచి పేరు తెచ్చుకొని, మండల ప్రజల ప్రశంసలు పొందారు. ఉత్తమ ఫోటోగ్రఫీని గుర్తించిన జిల్లా యూనియన్,జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘానికి ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. తాటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన మిత్రుల ందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిరవి, జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి జక్కుల భూమన్న,కోశాధికారి బొంగోని మధు, వివిధ



మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సంచల వ్యాఖ్యలు బోధన్‌లో హిందువులారా జనాభాను పెంచండి

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 20.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని రాకాసిపేట్ నుండి అంబేద్కర్ చౌరస్తార కు హిందు వాహిని ఆధ్వర్యంలో శోభయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించ బడింది ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పరిధి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాపు వెల్మ మాల మాదిగ ముదిరాజ్ వంటి అన్ని కులమా వారు ప్రాథమికంగా అందరూ హిందువులేని హిందువులందరూ సంఘటితం కావాల్సిన సమయం ఆకునమైందని పిలుపునిచ్చారు ఇందులో ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ తాను సనాతన ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాలని ఒక్కడు లేదా ఇద్దరు పిల్లలు చాలు అనే ఆలోచనకు పక్కనపెట్టి హిందువుల జనాభా పెంచుకోవాలని ఆయన సూచించారు ప్రతి ఇంటి నుంచి ఒక మోడీ ఒక యోగి నీ తయారుచేస్తారని ఆయన అన్నారు. ఓవైసీ అక్బరుద్దీన్ గతంలో చేసిన వ్యాఖ్యాలను ప్రస్తావిస్తూ హిందువుల ఐక్యత ఏంత అవసరము హిందువులు ముగ్గు తీబ2 నలుగు పిల్లల్ని




కణాలని పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కిషన్ మెడ పార్టీ ప్రకాష్ రెడ్డి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల రెచ్చగొట్టేందుకే దిష్టిబొమ్మ దహనాలు

- బిజెపి నాయకుల ఆగ్రహం




కామారెడ్డి , ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఓవైపు బిజెపి కార్యకర్తల సమావేశం జరుగుతుండగా తమను రెచ్చగొట్టేందుకే ఎమ్మెల్యే కేవీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారని పాల్వంచ బీజేపీ నాయకులు మండిపడ్డారు. పాల్వంచ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. షబ్బీర్ అలీ పై చేసిన విమర్శలకు సమాధానం చెప్పలేకనే గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై షబ్బీర్ అలీ స్పందించాలని డిమాండ్ చేశారు. కేవీఆర్ ను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఎక్కడికి రావడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని, అన్ని గ్రామాల్లో ఆయన పర్యటిస్తున్నారని స్పష్టం చేశారు. రూ.150 కోట్లు సొంత నిధులతో శాశ్వతంగా అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ క్రుగ్రాడం లో పీఎంకేవీవై 4.0 కింద ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 20:( తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ క్రుగ్రాడంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 కింద ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సులకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు సంస్థ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు, ఐటీఐ పూర్తి చేసిన వారు లేదా మధ్యలో విద్యను నిలిపివేసిన యువకులు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.




శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించ బడుతుందని, పరిశ్రమలకు అనుగుణంగా ప్రాయోగిక శిక్షణ ఇవ్వబడు తుందని తెలిపారు. అందుబాటులో ఉన్న కోర్సులు ప్రభుత్వ ఐటీఐ క్రుగ్రాడం వద్ద: సంఖ్యా నియంత్రిత యంత్రాల నిర్వాహకుడు విద్యుత్ వాహన సాంకేతిక నిపుణుడు త్రిమితీయ ముద్రణ నిపుణుడు ప్రభుత్వ ఐటీఐ కృష్ణనగర్ వద్ద: సంఖ్యా నియంత్రిత యంత్రాల ప్రోగ్రామర్ విద్యుత్ వాహన సేవా సాంకేతిక నిపుణుడు ఈ కోర్సులకు పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంబంధిత పారిశ్రామిక శిక్షణా సంస్థలను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

# దోమకొండ నుంచి జేబీఎస్ కు ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభం




కామారెడ్డి ,ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని)

ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ సూచన మేరకు కామారెడ్డి జిల్లా బేబీ పేట నుండిదోమకొండ మీదుగా జేబీఎస్ కి శుక్రవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో వారు ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 5:40 నిమిషాలకు దోమకొండ నుంచి జెబీఎస్ కు బయలు దేరుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. పెద్ద మల్లారెడ్డి, రామాయంపేట మీదుగా జేబీఎస్ కు 8:30 గంటల వరకు చేరుకుంటుందని అన్నారు. ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభించినందున మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిర్మల్ గౌడ్ ఈ బస్సు కండక్టర్ సుభాష్ రెడ్డి, డ్రైవర్ పర్వయ్యలను శాలువతో సన్మానించారు. గతంలో హైదరాబాద్ కు బస్సు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తాను తీసుకెళ్లానని అయన అన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రారంభించినందున రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఆర్ఎం, డిపో మేనేజర్లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఈ అవకాశం మును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కటికే శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు. దోమకొండ నుంచి జెపిఎస్ బస్సు ప్రారంభమైనందున ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

# అనాధలకు రెండు రూపాయలకే భోజనం పెడుతున్న అడ్వకేట్ నరేష్



**కామారెడ్డి, ఫిబ్రవరి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డు పక్కన ఆకలితో అల్మట్టిస్తున్న ఇతను చూసిన గుండె చాలా బాధ కలిగింది ఇలాంటి వారి గురించి కదా ఆకలితో ఎవరు కూడా పస్తులు ఉండి చావకూడదని ఉద్దేశంతో గత 11 సంవత్సరాల నుండి ఈ రెండు రూపాయలకుభోజనం పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు దయచేసి నేను స్వార్థంతో పెడతలేదు ఆకలితో ఎవరు కూడా పస్తులు ఉండకూడదు అని ఉద్దేశంతోఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆ ఛాయ శక్తులు నేను ప్రయత్నం చేస్తున్నాను దయచేసి మీయొక్క సహాయ సహకారాలు ఉంటే గనక ఇలాంటి వారికి సేవ చేయడానికి నేను వారికి ఉన్నాను మీ యొక్క సపోర్ట్ కూడా ఉంటే ఈ కామారెడ్డి పట్టణంలో ఎవరు కూడా ఆకలితో అలమటిస్తూ ఉండకుండా తీసుకోవాల్సిన బాధ్యత తీసుకున్నాను దయచేసి ఒకసారి ఆలోచించండి సాటి మనిషి కి బుక్కెడు అన్నం పెట్టి అతను మనలాగే మంచి కావున నా కర్తవ్యాన్ని నేను ఇలాగే ముందుకు కొనసాగిస్తూ ఉంటానని తెలిపారు.

# బోధన్ మున్సిపల్ కౌన్సిలర్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ రామ్మూర్తి..




**తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి 20..**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రమాణ స్వీకారం అనంతరం మునిసిపల్ చాంబర్లో బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లు పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అలాగే ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మునిసిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్డులలో ఏ సమస్య ఉన్న చైర్మన్ దృష్టి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి అన్నారు.

# అంగవైకల్యం విజయానికి అడ్డంకి కాదు- పట్టుదలే విజయానికి మార్గం

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక.**

హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కే నాగరంజిత్ ప్రతిభను చాటిచెప్పాడు. పాక్షికంగా వికలాంగుడు అయినప్పటికీ చదువులతో పాటు క్రీడల్లోనూ ముందంజలో నిలవడం అతని ధైర్యసాహసాల కు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆది నారాయణ పాఠశాలను సందర్శించి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగవైకల్యం ఏ పనికీ అడ్డంకి కాదని, మనసులో నమ్మకం మరియు పట్టుదల ఉంటే ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి శ్రమిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం ఉన్నదని తెలిపారు. విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కూడా ఎమ్మెల్యే అభినందించారు. నాగ రంజిత్‌ను సన్మానించి, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన రన్నింగ్ క్రీడా సామగ్రి కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**- అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం**



**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యక్రమంలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంతో గొప్పదని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రతి ప్రజాప్రతి నిధి ప్రధాన కర్తవ్యమని అన్నారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు పర్యవేక్షణలో చైర్మన్‌గా జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా జూపల్లి రమేష్‌తో పాటు కౌన్సిలర్లు దేరంగుల ప్రసాద్, దగ్గుమాలి మౌనిక, చిన్నంశెట్టి శ్రీను, కట్టా సింధుజ, కొట్టే నాగసునీత, ఎస్.కె రెహానా, ఎస్.కె నూర్జహాన్, మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, నార్లపాటి మహేష్, తిరుమలశెట్టి వెంకన్నబాబు, అట్టం రమ్య, మోర్ల రాజేశ్వరి, కారం కనకదుర్గ, దండాబత్తుల ఆదిలక్ష్మి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి లక్ష్యంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవ చేయాలని ఆయన కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని తెలిపారు.

# సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా: సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక**

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు.తనపై నమ్మకంతో గెలిపించినందుకు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి,వైస్ చైర్మన్ దార్ల సందీప్ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చైర్పర్సన్ వైస్ చైర్మన్ల తో పాటు పాలకవర్గ సభ్యులను మునిసిపల్ కమిషనర్ తో పాటు అధికారులు, పట్టణ ప్రముఖ రాజకీయ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కళ మాట్లాడుతూ.. పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు శుభ్రత, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే, పాలకవర్గ సభ్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ, కార్యాలయ అధికారులు, సిబ్బందిని సమన్వయ పరుస్తూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ భాషతో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 20( తెలంగాణ పత్రిక )**

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ఫిబ్రవరి 17న హైదరాబాద్ లోని దోమలగూడ లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 20 మంది సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు.జూలపల్లి మండలానికి చెందిన బడుగు సందీప్ జిగ్ జాగ్ వాకింగ్ లో 1వ బహుమతి , కమాన్ పూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎడునూరి పౌర్ణమి చెస్ పోటీలో 1వ బహుమతి, రొంపికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కటకం శ్రీరామ్ చరణ్ పరుగుపందెంలో 1వ బహుమతి, మ్యూజికల్ చైర్ లో 2వ బహుమతి, జిగ్‌జాగ్ వాకింగ్ లో 2వ బహుమతి సాధించారు.విజేతలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి శారద ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి జి.శారద, ఐఈ కోఆర్డినేటర్ జి. కవిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 23 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి

**- ఆసక్తి గల యువతకు అగ్ని వీర్ పరీక్షల కోసం 90 రోజులో ఉచిత శిక్షణ**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక )**



జిల్లాలో ఆసక్తి గల యువతకు అగ్ని యూపిహెచ్ఎస్ పరీక్షల సన్నద్ధం అయ్యేందుకు వీలుగా 90 రోజుల పాటు శారీరక ,లిఖిత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతకు సైన్యంలో చేరే అర్హత సాధించేందుకు అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం 2026 కార్యక్రమ ద్వారా అగ్నివీర్ అభ్యర్థులకు పూర్తి స్థాయి శారీరక లిఖిత పరీక్షల శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షల అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసక్తిగల యువత ఫిబ్రవరి 23 లోపు తమ పేర్లు ఉచిత శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోవాలని, ఫిబ్రవరి 25న దరఖాస్తు చేసుకున్న వారికి మెడికల్ పరీక్షల నిర్వహించి శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఒకటి నుంచి మే 31 వరకు శిక్షణ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని వీరి వయస్సు 17.5 నుండి 22 మధ్యలో ఉండాలని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్ అందించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత తేదీలలో రుద్రమదేవి స్టేడియం, సెంటెనరీ కాలనీ, రామగిరి నందు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు 9573688952, 9949725 997,8106807784 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కర్ర విజయ

**- భగవాన్ రెడ్డి..**

వీణవంక, ఫిబ్రవరి 20

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-2 లో శుక్రవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ కర్ర విజయ-భగవాన్ రెడ్డి పాలకవర్గం చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ, మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని, గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని, ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాల్వా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా, ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి -రాజు, వార్డు



సభ్యులు వడ్డేపల్లి సుజాత, పోతుల శ్రీలత, పోతుల వనజ, ఉయ్యాల నాగరాజు, అంబాల అనిల్, గుంటి తిరుపతి,అంగన్వాడి టీచర్ కట్ట సరిత, ఆయా లక్ష్మి,గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో విద్యుత్ సమస్యలకు చెక్‌డ 50 కొత్త కరెంటు స్తంభాలు, లైన్ల ఏర్పాటుకు గ్రామపంచాయతీ తీర్మానం

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో కరెంటు సౌకర్యం మెరుగుపరచేందుకు మొత్తం 50 విద్యుత్ స్తంభాల ఏర్పాటు మరియు కొత్త కరెంట్ లైన్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానం ఆమోదించి, విద్యుత్ శాఖ ఏఈకి అధికారికంగా తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రుక్మిణి మాట్లాడుతూ చంద్రుగొండ గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా కొన్ని వీధుల్లో కరెంటు స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇది శుభవార్త అని, ఎక్కడ స్తంభాలు మరియు విద్యుత్ లైన్లు లేవో అక్కడ త్వరలోనే కొత్తగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలోని దీర్ఘకాలిక విద్యుత్ సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ కట్టుబడి పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామ ప్రజలకు త్వరలోనే పూర్తి స్థాయి విద్యుత్ సౌకర్యం అందు



బాటులోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక పొత్తు



**- బిజెపి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం,బైక్ ర్యాలీ.**

**- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు.**

హుజురాబాద్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

బిజెపి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం పురస్కరించుకుని పట్టణంలో పెద్దసంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, స్వామి వివేకానంద, గాంధీ విగ్రహాలకు కౌన్సిలర్లు పూలమాల వేసి, స్మరించుకున్నారు.మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ ఆయాజ్ మూడోవ వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి-రాజు, 10వ వార్డు కౌన్సిలర్ తూర్పటి చందన-శంకర్, 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య-పరుశరాములు తో ప్రమాణస్వీకారం చేయించారు, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లను చైర్మన్, వైస్ చైర్మన్లు శాలువాలతో సన్మానించారు.



ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లేకపోయినా ఆరెండు పార్టీలు అనైతిక పొత్తు కొనసాగించాలని లోపాయికారీ ఒప్పందం చేసుకుని చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్నాయని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చైర్మన్ ఎన్నిక కోసం బిజెపి మద్దతు కావాలని అడిగాయని, మద్దతు ఇస్తే బిజెపికి వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు కోట్ల రూపాయల ఆశ చూపిన బిజెపి కౌన్సిలర్లు పార్టీ నిర్ణయం మేరకు అవినీతి పార్టీలకు మద్దతు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనలేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ (యు డి ఐ డి) కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు . పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక )

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు చేశారు. కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# మార్బుల్ షాపులో 2.7 కిలోల ఓపియం స్వాధీనం

**- ముగ్గురు అరెస్ట్ మరో నిందితుడు పరారీ**



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మార్బుల్ దుకాణంపై ఎస్‌వోటీ మాధాపూర్ పోలీస్‌లు నిర్వహించిన దాడిలో భారీగా మత్తు పదార్థం పట్టుబడింది. ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 2.7 కిలోల ఓపియంను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌తో పాటు నిందితులను ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వపై ప్రత్యేక దృష్టి పెట్టి తరచూ తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

**- ముధోల్ సీఐ రవీందర్ నాయక్**



ముధోల్:20ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కోలిగల్లిలో వేకువజా మున శుక్రవారం పోలీస్ కమ్యూని టీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినట్లయితే వెంటనే 100కు డయల్ చేయాలని చెప్పా రు. సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క రూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. యు వత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం విరిగి మహిళకు తీవ్ర గాయాలు

ముధోల్:20ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగి మహిళకు స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని చించాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బైంసా మండలంలోని మాగం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ రెండు రోజుల క్రితం శుభకార్యానికి చించాల గ్రామానికి వచ్చింది. దీంతో శుక్రవారం ఇంటి ముందర ఆరు బయట బ్రేష్ చేస్తుండగా శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభం ఒకేసారి విరిగి లక్ష్మిపై పడడంతో తీవ్ర గాయాల య్యాయి.వెంటనే కుటుంబ సభ్యులు గాయాలపాలైన లక్ష్మిని బైంసా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనలు మేరకు నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం





చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

చండూరు మున్సిపాలిటీ మండల ప్రజలకు శుభవార్త. ఫిబ్రవరి 22, 2026 ఆదివారం నాడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. చండూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. 50 సంవత్సరాల పైబడిన వారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ మరియు ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలతో హాజరుకావాలని సూచించారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమున్న వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఉచితంగా శస్త్రచికిత్స చేసి తిరిగి తీసుకువస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చండూర్ మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు కోరారు.

# రైతులకు అవగాహన సదస్సు...



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో కథలాపూర్ మండల వ్యవసాయ అధికారిని యోగిత ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నూతన వరి వంగడాల పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు ను బొమ్మన గ్రామ రైతులు హార్టికల్చర్ అధికారి నెలకు ఒకసారి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అడగగా డి హెచ్ ఎస్ ఓ గారికి ఫోన్ ద్వారా కాయితి నాగరాజు విషయం తెలుపగా వెంటనే స్పందించిన డి హెచ్ ఎస్ ఓ  గారు తప్పకుండా సదస్సు ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు కాయితి నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలోఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ఏవో మౌనిక నాయకులు ఎండి మొయినోద్దీన్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లో శ్రీ లేఖ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు.



కోదాడ : ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక)

కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల తేజ పిల్లల హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లేఖ హాస్పిటల్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ. వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్ ఎంబిబిఎస్,ఎండి క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింగుల అంజన్ గౌడ్, డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్ తదితరులు  నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం ప్రవీణ్.

హుజురాబాద్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

శుక్రవారం రోజున పాతర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ముగ్గు కార్యక్రమంలో అన్నం ప్రవీణ్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది పేద ప్రజలకు గృహ హక్కు కల్పించాలనే మహోన్నత ఆలోచనతో ప్రారంభమైన గొప్ప సంకల్పమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సహకారంతో పాతర్లపల్లి గ్రామానికి 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజలంతా సంతోషంగా తమ సొంత ఇంటి కల నెరవేరుతుందని సంతోషం వ్యక్తంచేశారని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకీ, ప్రజా ప్రభుత్వానికే మా మద్దతు ఉంటుందని తెలిపారని అన్నం ప్రవీణ్ అన్నారు.“ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం,ప్రతి ఇంటికి సంతోషం,ప్రతి కుటుంబానికి భద్రత” అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నం ప్రవీణ్ తెలిపారు.ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా, ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీర్వాదాలు ఉండాలని, మీ



సహకారంతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్దామని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరెడ్డి కొండాల్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మడిపల్లి మంగసంపత్, కొడారి సునీతారాజు, కొడారి లతకొమురయ్య, నాయకులు కోడం నారాయణ, కోడం భిక్షపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- కురిమెల్ల శంకర్ పిలుపు
- బిఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్

కొత్తగూడెం, ఫిబ్రవరి 20:( తెలంగాణ పత్రిక)

బహుజన వాదులు, పూలేఅంబేద్కర్ సిద్ధాంతాలను విశ్వసించే నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బహిరంగ పిలుపునిచ్చారు కురిమల శంకర్. బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో బహుజన వాదానికి బలమైన వేదికగా స్థానిక సంస్థలు మారాలని అన్నారు. పూలేఅంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రజాప్రతినిధులుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోరాటం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమని, “పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప” అన్న నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బహుజన వాదులను ఏకం చేయడానికి బహుజన సమాజ్ పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులకు బీఫార్మ్ అందజేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం, ఉద్యమ పట్ల నిబద్ధతకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బహుజన శక్తులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి విస్తృత స్థాయి సమావేశాలు, చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరచి బహుజన రాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయదలచిన పూలేఅంబేద్కర్ వాదులు తనను సంప్రదించాలని ఆయన సూచించారు. సంప్రదించవలసిన నంబర్:




9908796369 “చేయి చేయి కలిపితేనే బహుజన రాజ్యం సాధ్యం” అని కురిమల శంకర్ పేర్కొన్నారు.

# బిఏఎస్ఎఫ్ యూఎస్ 341 మిరప రకం పై క్షేత్ర ప్రదర్శన

- అధిక దిగుబడి సాధించిన రైతు వట్టి శ్రీనివాసరెడ్డి ని సన్మానించిన కంపెనీ ప్రతినిధులు.

పినపాక, తెలంగాణ పత్రిక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 20.

బిఏఎస్ఎఫ్ యూఎస్ 341 మిర్చి రకము పంట అధిక చీడ పీడలను తట్టుకొని అధిక పూత,కాతతో అత్యధిక దిగుబడులు వస్తున్నాయని కంపెనీ టెరిటరీ మేనేజర్ పి స్టీఫెన్ హర్షం వ్యక్తం చేశారు. పినపాక మండలశీ,పాతరెడ్డి పాలెం పంచాయితీలోని అదే గ్రామానికి చెందిన వట్టి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు క్షేత్రాన్ని బిఏఎస్ఎఫ్ యూఎస్ 341 మిరప రకంపై వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు కలిసి మిర్చి తోటని పరిశీలించిన సుమారు 300 మందికిపైగా రైతులు బిఏఎస్ఎఫ్ యూఎస్ 341 మిర్చి రకము అధిక చీడపీడలను,తెగుళ్లను తట్టుకొని అధిక పూత, కాయలతో మంచి దిగుబడులు రావడాన్ని ఫీల్డ్ లో మంచి రంగుతో, అధిక కాత తో ఉండడం చూసిన రైతులు హర్షం  వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు రమేష్,రాకేష్ కంపెనీ మార్కెటింగ్ డెవలప్మెంట్



ఆఫీసర్ సీ నరేష్ ఫీల్డ్ అసోసియేట్స్ సిబ్బంది,కంటిపూడి వెంకన్నబాబు, పొనగంటి శ్రీను, కురుకూరి శ్రీనివాస్ రావు,గీద కొండయ్య, బొడ్డు రాంబాబు, గీద శ్రీను, మునిగేల సంతోష్, పొనగంటి రాంబాబు, పొనగంటి శివకృష్ణ, మంగయ్య, జి వేణు గోపాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్ట పై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం





- హుండీ ఆదాయం రూ. 80.92 లక్షలు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడ గుట్టపై వెలిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార విశ్వాసంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ద్వారా రూ. 8,62,677 ఆదాయం వచ్చినట్లు, దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదానానికి భక్తులు అందించిన విరాళాలు కలిపి మొత్తం రూ. 80,92,132 ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతం చేసిన సైబరాబాద్ పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా సేవలందించిన హెచ్ఎండబ్ల్యూఎస్, ఆలయ ప్రాంగణం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన జిహెచ్ఎంసి అధికారులను ఆయన అభినందించారు. మహోత్సవాల నిర్వహణలో సమన్వయంతో సహకరించిన అమీన్‌పూర్ ఎమ్మార్వోతో పాటు అన్ని శాఖల అధికారులు, దాతలు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు, భక్తులకు ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# గీతంలో డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ స్మారకోపన్యాసం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (జీవీఎస్)లో శుక్రవారం శాంతి స్వరూప్ భట్నాగర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన పేరిట నెలకొల్పిన అవార్డును పొంది, ప్రస్తుతం ఐఐటీ హైదరాబాదులో బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జి.నరహరి శాస్త్రి స్మారకోపన్యాసం చేశారు. భారతదేశంలోని 'పరిశోధన ప్రయోగశాలల పితామహుడు'గా పరిగణిస్తున్న దిగ్గజ శాస్త్రవేత్తకు ఈ కార్యక్రమంలో నివాళు లర్పించారు. దేశ శాస్త్రీయ పరిశోధన మౌలిక సదుపాయాలను రూపొందించడం లో ఆయన మార్గదర్శక పాత్రను కొనియాడారు. ప్రొఫెసర్ శాస్త్రి తన ప్రసంగంలో, జాతీయ ఆర్థిక వ్యవస్థలను రూపొందించడంలో సాంకేతికత, పరిశోధన యొక్క పరివర్తన శక్తిని ప్రముఖంగా ప్రస్తావించారు. పారిశ్రామిక విప్లవం సమయంలో, తరువాత సాంకేతిక పురోగతిని స్వీకరించిన దేశాలు వేగవంతమైన వృద్ధిని ఎలా సాధించాయో ఆయన విడమరచి చెప్పారు. భారతదేశం ప్రాథమిక, అనువర్తిత శాస్త్రాలపై తన దృష్టిని బలోపేతం చేసుకోవాలని సూచించారు. భారతదేశ జాతయ స్థూల ఉత్పత్తి (జీ.డీ.పీ)లో పరిశోధన, అభివృద్ధికి వెచ్చిస్తున్న మొత్తం క్రమం తగ్గడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఆవిష్కరణ, శాస్త్రీయ పరిశోధనలలో కొత్త పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, జగదీష్ చంద్రబోస్, సత్యేంద్రనాథ్ బోస్ వంటి దార్శనిక భారతీయ శాస్త్రవేత్తల సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రొఫెసర్ శాస్త్రి వారి శ్రేష్ఠత, సమగ్రత, జాతి నిర్మాణం యొక్క వారసత్వం నుంచి ప్రేరణ పొందాలని కోరారు. భారతదేశ అతిపెద్ద జనాభాను ఒక బలంగా చూడాలని, ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాల ద్వారా జ్ఞానాన్ని సంపదగా మార్చుకోవాలని యువతను ప్రోత్సహించారు. కనీసం 20 శాతం మంది



గ్రాడ్యుయేట్లు వ్యవస్థాపకులుగా, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని ప్రొఫెసర్ శాస్త్రి ఆకాంక్షించారు. అర్థవంతమైన ప్రశ్నలు అడగడం, శాస్త్రీయ ప్రయోగాలు, మోడలింగ్‌ను అనుసరించడం, సామాజిక ప్రయోజనం కోసం జ్ఞానాన్ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భారత్ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, వారు నాయకులుగా ఆలోచించి జాతి పురోగతికి దోహపడాలని పిలుపునిచ్చారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ విశిష్ట ఆచార్యుడు, డీ.ఎస్.టీ. పూర్వ కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అతిథిని స్వాగతించి, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రెజా, పలువురు విభాగాధిపతులు, అధ్యాపకులతో కలిసి సత్కరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం వందన సమర్పణ చేశారు. సైనిక్ పురిలోని భారతీయ విద్యాభవన్ డిగ్రీ కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయ వంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క బహుళ దశలలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), అధునాతన గణాంక సాధనాల వినియోగాలపై మార్గనిర్దేశనం చేశారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన చర్చలు, జ్ఞాన మార్పిడి కోసం ఈ వేదిక తోడ్పడింది. న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేశారు. దీని తరువాత సౌరభ్ గుప్తా, 'క్యూబీడీ: ఫార్మా అభివృద్ధిలో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, ఫార్మా అభివృద్ధిలో జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబీడీలో డీవోఈ ఒక ప్రధాన సాధనం' అనే అంశంపై ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత ఉపన్యసించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.ఆ తరువాత ఆకర్షణీయమైన గోడ పత్రికల ప్రదర్శనను నిర్వహించారు. సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్



సదస్సు లక్ష్యాలను వివరించి, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ఆరంభమైన సదస్సు, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆవిష్కరణ, నాణ్యతతో నడిచే ఔషధ పరిశోధన, పరిశ్రమ-విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.

# గాంధీ - అంబేడ్కర్ల ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

- జైభారత్ సామాజిక విప్లవ రణభేరి 100 సభలను విజయవంతం చేయండి
- ఖడ్గిసి గుండు వెంకన్న
- జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు

మోతె , ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

జై భారత్ సామాజిక విప్లవ రణభేరి ఆధ్వర్యంలో గాంధీ అంబేద్కర్ ల ఆశయాలను సాగించడానికి కుల మతోన్మాదాలను అరికట్టాలని లక్ష్యంతో రణభేరి తలపెట్టిన 100 సభల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కన్వీనర్ డా.ముప్పారం ప్రకాశం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో కొన్ని శక్తులు గాంధీ అంబేద్కర్ల మధ్య వైర్యం ఉన్నదని వారు వేరు వేరని ఆ మహనీయుల ఆశయాల పట్ల నమ్మకం ఉన్న ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆ మహనీయుల చరిత్రను వక్రీకరిస్తే జై భారత్ సామాజిక విప్లవ రణభేరి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. చరిత్రను వక్రీకరించాలని ప్రజల మధ్య అశాంతిని సృష్టించే మనువాదులను ఎదుర్కోవడం కోసం ఈ రాష్ట్రంలో 100 సభల కార్యక్రమాన్ని జరుపుతున్నామని , ఈ సభలో ప్రజలు కుల మతాలకతీతంగా , రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని చైతన్యవంతులై ఈ దేశ చరిత్రను దేశాన్ని




కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖధిజ్ఞాసి గుండు వెంకన్న , జై భారత్ ఎస్సీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఖాధిజ్ఞాపి నోసిన కోటయ్య, పూలే జై భారత్ సామాజిక విప్లవ రణభేరి జిల్లా నాయకులు రణపంగు శ్రవణ్ , వెంపటి ఆనంద రాము ప్రజా పరిరక్షణ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర నాయకులు వెంపటి ఆనంద రాము ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా ఇంచార్జి రాము, నవిల గణేష్ , జటంగి సమునయ్య , జైభారత్ రాష్ట్ర నాయకులు ఖధిజ్ఞాసి రాజు, కిరణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులైన యువతి యువకులకు స్టడీ మెటీరియల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతి యువకులకు డీఎస్సీ, గ్రూప్ వన్ గ్రూప్ టు, ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కావలసిన మెటీరియల్, పుస్తకాలు ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతి యువకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంను గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి, గ్రంథాలయంలోని అన్ని గదులను పరిశీలించి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి యువకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే యువతి యువకులు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని, అవసరమైతే అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ఐటీడీఏ తరఫున అందిస్తానని అన్నారు. గిరిజన యువతి యువకులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మారుమూల మండలాలలో గ్రంథాలయంలు లేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రుగొండ, టేకులపల్లి, దమ్మపేట మండలాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా



సహకరించాలని గ్రంథాలయం చైర్మన్ వీరబాబు పిఓ దృష్టికి తీసుకురాగా ఆ మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఖాళీగా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని వెంటనే ప్రతిపాదనలు తనకు పంపించాలని, తప్పనిసరిగా ఆ మండలాలలో గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ చూస్తూ అర్ధరాత్రి అపస్మారక స్థితిలో పడిపోయిన యువకుడు

- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):



మండల పరిధి ఆరెగూడెం గ్రామానికి చెందిన కుక్కల జోగయ్య కుమారుడు కుక్కల తిరుపతి 24 సంవత్సరాలు గురువారం అర్ధరాత్రి వరకు మొబైల్ ఫోన్ చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితిలో పడిపోవడం గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుమానస్పదంగా పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ రాజు తెలిపారు. సంఘటన స్థలం చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో ఇంట్లో ఉరివేసుకున్న మహిళ

- మృతురాలి మృతి పై అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు
- ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పహారా
- తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):



అనుమానాస్పద స్థితిలో ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన మండల పరిధి చేరిల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది తూప్రాన్ సిఐ రంగ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం అనుమానస్పదంగా చేరిలా గ్రామానికి చెందిన బండ మంజుల 28 ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. బండ మంజుల బంధువులు ఎస్ కొండాపూర్ గ్రామం నుండి ఒక కుమ్మడిగా తరలివచ్చి చేరిలా గ్రామంలో ఆందోళనకు దిగారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. బాధితులతో మాట్లాడి శాంతింప చేశామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పోలీస్ పహార చేస్తున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ తొలి సమావేశం



చేగుంట ఫిబ్రవరి 20, (తెలంగాణ పత్రిక)

చేగుంట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ తొలి సమావేశం చైర్మన్ తాడేం వెంగల్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఉష చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుర్మ లక్ష్మి, మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, అన్నం ఆంజనేయులు, కాషా బోయిన శ్రీనివాస్, బల్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ రఫీ,లక్ష్మణ్ సెట్, రమేష్ సెట్, సూపర్ వైజర్ ఈశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



తెలంగాణ పత్రిక సూర్యాపేట ఫిబ్రవరి 20

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, నూతన మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత.

మంగపేట,ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక)



మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన శేరు నర్సింహారెడ్డి అనారోగ్యానికి గురై వరంగల్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో ఐసీయులో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామానికి కొంతమంది యువకులు గ్రామ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగా స్పందించిన గ్రూపు సభ్యులు, దాతల ద్వారా సేకరించిన నగదు 53,500/- రూపాయలను శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగుపడటం కోసం ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ మల్లారెడ్డి, మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, పిట్టల బాలకృష్ణ, మండల రమేష్, పూజారి యాకంతం,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## పోచమ్మ తల్లి ఆలయానికి విరాళం అందజేసిన వేముల మనోహర్.



కొడిమ్యాల, ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక. ప్రతినిధి).

కొడిమ్యాల మండల కేంద్రంలో ఊళ్లె పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణ దశలో ఉన్న సందర్భంలో ఆలయ అభివృద్ధి కొరకు కొడిమ్యాల గ్రామానికి చెందిన వేముల మనోహర్ 5016/- రూపాయలు చెన్న నర్సయ్య జమున దంపతులు 5016/- శుక్రవారం రోజున ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇట్టి సందర్భంగా విరాళాలు అందించిన గ్రామస్థులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా పోచమ్మ తల్లి ఆలయానికి వస్తురూపేన, ధన రూపేనా సహాయం చేసే భక్తులు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఊళ్లే పోచమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు రాచకొండ చంద్రమోహన్, సభ్యులు జక్కుల మల్లేశం, అంకం రాజేశం, పెన్నా మహేష్, ఐట్ల రమేష్, అన్ని కులాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లో లోపాలు



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఎఫ్‌సిఎస్ కోపరేటివ్ బ్యాంక్‌లో కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చే ఎరువులు ప్రైవేట్ దుకాణదారులు మోసం చేసి ఎక్కువ రేటు తో అమ్ముతున్నారని, రైతులకు ఇబ్బందులు కలగకుండ ఉండడానికి ప్రభుత్వం గుర్తించి ఎఫ్ సి ఎస్ బ్యాంకు వద్ద గోదాం నిర్మాణం కొరకు సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు నూతన భవనం ఏర్పాటు పునాది లోపల(బరంతి) నాణ్యమైన మట్టిని నింపకుండా రోడ్లపై ఉండే పాత గోడల మట్టి, పెద్దపెద్ద బండరాళ్లతో కూడిన మట్టిని తీసుకువచ్చి అందులో నింపుతున్నారని, ఇలా చేస్తే తొందరగా కుంగిపోయే అవకాశం ఉన్నదని నల్లగొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామ మాజీ సర్పంచ్, చండూరు కోపరేట్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నాతాల అంజిరెడ్డి డిమాండ్ చేశాడు. కాంట్రాక్టర్లు తక్కువ ఖర్చుతో దొరికే నాసిరకం, బండరాళ్లతో కూడిన మట్టితో డబ్బులను మిగిలిచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని,డి ఈ, ఏ ఈ ల పర్యవేక్షణ లోపించిందని చెప్పడంలో ఇదొక నిదర్శనమని ఆయన తెలిపాడు.రైతులకు శాశ్వతంగా ఉపయోగపడే గోదాము ను కాంట్రాక్టర్లు మోసం చేయొద్దని, నిర్మాణంలో ఎలాంటి లోపాలు ఉండదని తక్షణమే అందులో ఉన్న మట్టి పెద్ద బండ రాళ్ళను తొలగించాలని, తొలగించని పక్షంలో అధికారులపై,కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని తెలియజేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం



ముధోల్,ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని విట్టోలి గ్రామానికి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం సర్పంచ్ రుచిత -దిగంబర్ ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందన్నారు. నిరుపేదల సొంతింటి కల సహకారం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. ఏలాంటి అవకతవకలు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విడతలవారీగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, సెక్రటరీ అనూష ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన సదాశివపేట కాంగ్రెస్ పార్టీ నూతన కౌన్సిలర్స్ బృందం





సదాశివపేట ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా ఐఏఎస్ ప్రావీణ్య గారిని టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి గారి నేతృత్వంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా సదాశివపేట పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్స్ పులి మామిడి మమత, లక్ష్మీ ప్రియ, శాజ్జీ భాయ్, వాజీద్, ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, గౌరీదేవి, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, గోపిప్రియాంక, ఎరుకలనర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ అందరూ కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియజేశారు. గెలిచిన కౌన్సిలర్స్ అందరికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు నూతన కౌన్సిలర్స్ అందరికి అల్ ది బెస్ట్ చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ పరిస్థితుల పై జీవన్ రెడ్డి ఎదుర్కొంటున్న సవాళ్ల పై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి కీలక వాక్యాలు చేశారు

సంగారెడ్డి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి సీనియర్ నేత జగ్గరెడ్డి కీలక వ్యాఖ్యలపై జీవన్ రెడ్డికి కష్ట కాలంలో వాటికి అండగా నిలబడ్డ జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా చూడాలని అభిప్రాయపడ్డా రూ. జీవన్ రెడ్డిని ఎంతమంది ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఈనాడు పార్టీ మారలేదు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆయన ఎమ్మెల్సీగా కాంగ్రెస్ లోనే కొనసాగారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎంపీగా రెండుసార్లు టికెట్లు ఇచ్చిన స్థానికంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా ఆయన ఓడిపోయారని తెలిపారు. టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు ఈ అంశంపై తన అభ్రయాలు చెప్తానని వెల్లడించారు. జీవన్ రెడ్డి అస్వస్థకు గురై ఆస్పత్రిలో ఉన్న సమయంలో జగ్గరెడ్డి ఈ వ్యాఖ్యలు చేయడం హార్ట్ టాపిక్ గా మారింది. జగ్గారెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఇటీవల రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆయన గురువారం ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంతరావు జెట్టి కుమారులకు రాజ్యసభ స్థానంలో అవకాశం కల్పించాలని



రాహుల్ గాంధీని కోరనున్నట్లు ఆయన వెల్లడించారు.

## సంగారెడ్డి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

– జిల్లా కలెక్టర్ ప్రీ ప్రావిణ్య

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్ & బి రవాణా ఆర్టీసీ పంచాయతీ రాజ్ విద్యుత్ వైద్య ఆరోగ్య శాఖ పోలీస్ ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పరిస్థితిని శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలు ముఖ్యంగా జాతీయ రహదారులపై చోటుచేసుకున్న ప్రమాదాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రమాదాల గణాంకాలు కారణాల పై సమగ్ర విశ్లేషణ చేయాలన్నారు తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు రిఫ్లెక్టర్లు స్పీడ్ బ్రేకర్లు సిగ్నల్స్ ఏర్పాటు చేయడం రోడ్ల మరమ్మతులు వంటి చర్యలను చేపట్టాలని సూచించారు అలాగే రహదారుల వెంట పెరిగిన చెట్ల కొమ్మలు అడ్డంకులు తొలగించడం సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు ఎక్కడైనా ప్రమాదం



సంభవించినప్పుడు దానికి గల అసలు కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి భవిష్యత్తులో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం కలిగి ఉండాలని తెలిపారు రోడ్డు భద్రత అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

## మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కావాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):

జిల్లా వ్యాప్తంగా మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించిచారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓ లు, హౌసింగ్ ఏఈ, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో ఇందిరమ్మ గృహాలు ఎన్ని మంజూరు, ఎన్ని గ్రౌండింగ్, నిర్మాణంలో ఉన్నవి బేస్మెంట్, గోడలు, స్లాబ్, స్థాయిలలో ఎన్ని, నిర్మాణం మొదలు పెట్టి మధ్యలో పనులు ఆగినవి ఎన్ని, పే మెంట్ వివరాల గూర్చి ఆరా తీశారు. మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కావాలని మంజూరు అయినను కట్టుకొని వారితో చర్చించి ఎందుకు గల కారణాలను తెలుసుకోవాలని సుముఖంగా లేని అప్లికేషన్ డిలీట్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. ఎంపిడిఓ, ఎంపీఓ ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామం వారిగా ఆయా స్థాయిలో ఉన్న నిర్మాణాలను తరచూ పర్యవేక్షణ చేస్తూ గృహ నిర్మాణాలను పూర్తి చేయించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పూర్తి కాగానే పోటో క్యాప్చర్ చెయ్యాలని గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పే మెంట్ విషయంలో లబ్ధిదారులకు గల అపోహలను తొలగించాలని తప్పనిసరిగా ప్రభుత్వం లబ్ధిదారులకు నిధులు వారి ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. సమీక్షా సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పవన్ కుమార్, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

– కమిషనర్ ఆదేశాల మేరకు సరూర్నగర్ చెరువులో గంబూసియా చేపల విడుదల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

దోమల నివారణకు సరూర్నగర్ చెరువులో సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ గారు, ఎంటమాలజి విభాగం సీనియర్ ఎంటమాలాజిస్టు మాధవరెడ్డి గారు వారి సిబ్బందితో కలిసి 25,000 గంబూసియా చేపలను విడుదల చేశారు. చెరువులు, కుంటలలో గంబూసియా చేపల విడుదల అనేది దోమల నివారణకు ఒక మంచి జీవశాస్త్ర పద్ధతి అని తెలిపారు. ఒక గంబూసియా చేప రోజుకు 100 నుండి 150 దోమల లార్వాను తినేస్తుంది అని తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతితో రాబోయే రోజులలో దోమల బెడద ఎక్కువగా ఉండే అన్ని కుంటలు చెరువులలో గంబూసియా చేపల విడుదలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము అని తెలిపారు.



## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక:**



జిల్లాలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూ సేకరణ పై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ భూపాలపల్లి జిల్లా పర్యటన

**– బోర్ర వచన కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలను, మరియు హాస్పిటల్ ను విజిట్ చేయుటకు వచ్చిన అధికారికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్చంతో స్వాగతం తెలిపారు. తదనంతరం బాలల హక్కుల కమిషన్ మెంబర్ బోర్ర వచన్ కుమార్ శుక్రవారం భూపాలపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను, మైనార్టీ బాలుర పాఠశాలను, ప్రభుత్వ హాస్పిటల్ ను, సింగరేణి ఏరియా హాస్పిటల్ ను, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కాటారం సందర్శించి, బాలల భవిష్యత్తు కోసం, వారి హక్కుల కోసం ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ బాధ్యతగా విధి నిర్వహించాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి భవిష్యత్ తరాన్ని బాగు చేయాలని తెలియజేయడం జరిగింది. హాస్పటల్లో బాల రోగుల బాగోగులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే మైనారిటీ పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడిలోని పౌష్టికాహారం ప్రతి బాలలకు అందే విధంగా చూడాలని సిడిపిఓ కు మరియు సూపర్వైజర్ కు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్. హే అనిల్ చంద్రరావు, జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ డిప్యూటీ సూపర్డెంట్ వెంకటరత్నం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా వెటర్నరీ డాక్టర్ కుమారస్వామిచైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు అని జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తెలిపారు తెలిపారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ ఆర్థిక సంవత్సర బడ్జెట్ సర్వసభ్య సమావేశం

**– జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కోట రాజబాబు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక:**



జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు, 2026- 2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశము జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు కోట రాజబాబు అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సర్వసభ్య సమావేశంలో 2026 -2027 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు సంచాలకులు,పౌర గ్రంథాలయ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు అనుమతించారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు నూతన పుస్తకంలు కొనుగోలు చేయుటకు ప్రాముఖ్యత చూపాలని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ ల నుండి రావలసిన గ్రంథాలయ పన్నును జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లికి జమ చేయాలని జిల్లా పంచాయతీ ఆధీకారుల ను కోరినారు, గ్రంథాలయ పన్ను సకాలంలో చెల్లించినట్లయితే పాఠకులకు మెరుగైన సేవలను అందించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి టి.శ్రీలత, విద్యాశాఖ నుండి కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ శాఖ నుండి మోహన్, జిల్లా పౌర సంబంధ సమాచారశాఖ నుండి రంజిత్ గ్రంధాలయ సిబ్బంది. టీ.చంద్రమౌళి పాల్గొన్నారు.

## పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో అభివృద్ధి పనుల పై సమీక్ష**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక**



జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈ డబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రతి వర్గానికి సమానహక్కులు, అవకాశాలు మరియు న్యాయం అందించాలి

**– ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక**

సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు న్యాయం అందించాల్సిన అవసరం ఉందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డిఎల్ఎస్ఎ పి.లక్ష్మణాచారి సమన్వయంతో శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (మహిళ), సిరిసిల్లలో రాజనీతి శాస్త్ర విభాగం సహకారంతో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంను జరుపుకుంటామని, సమానత్వం, సమగ్ర అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ మరియు సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఆచరిస్తున్నామని తెలిపారు. పేదలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయం, విద్య, ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అనేది కేవలం చట్టపరమైన హక్కుల పరిమితిలో కాకుండా, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంలో కూడా ప్రతిఫలించాలని అన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ .ఈ.జ్యోతి, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, కడగండ్ల తిరుపతి, అరుణ, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకురాలు నవ్యశ్రీ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భారీ అగ్నిప్రమాదం కాలి బూడిదైన దుకాణం

**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక )**



జహీరాబాద్లోని సుభాష్గంజ్లో గల శ్రీ సాయి కాన్ఫెక్షనరీ దుకాణంలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి సుమారు రూ 10 లక్షల విలువైన ఆస్తి నష్టం వాటిల్లింది యజమాని దుకాణం మూసి వెళ్లిన తర్వాత ఈ ఘటన జరిగింది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు ముప్పు తప్పింది స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ అన్న స్థానిక యువకులతో కలిసి సహాయక చర్యలలో పాల్గొన్నారు ప్రమాదంలో దుకాణంలోని మొత్తం సామాగ్రి కాలి బూడిద అయ్యింది ప్రమాదంలో నష్టపోయిన దుకాణం యజమాని నరేందర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని నామ రవికిరణ్ తెలియజేశారు.

## బహిరంగంగా చెత్త కాల్చినందుకు 5 వేల రూపాయలు జరిమానా




**ఆదిభట్ల సర్కిల్ ఫిబ్రవరి 20( తెలంగాణ పత్రిక ):**

రంగారెడ్డి జిల్లా,ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ పక్కన గల ది లష్ రిట్రీట్ యాజమాన్యం గురువారం సాయంత్రం భారీ ఎత్తున ప్లాస్టిక్ నిలువలు కాల్చినట్లు సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు శుక్రవారం ఉదయం హాల్ ప్రాంతానికి చేరుకొని ది లష్ రిట్రీట్ యాజమాన్యానికి 5 వేల రూపాయల జరిమానా విధించారు. బహిరంగంగా చెత్త కాల్చడం నిషేధంలో ఉన్నట్లు దీన్ని ఎవరు ఉల్లంఘించిన ఉపేక్షించేది లేదని శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత అన్నారు. ప్రభుత్వానికి అధికారులకు ప్రజలు సహకరించాలని చట్టాల్ని గౌరవించాలని ఈ సందర్భంగా తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు నీరు నీడ అందించాలి

**– కూలీలు తప్పనిసరి లేబర్ కార్డు తీసుకోవాలి.**

**– తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్.**



**దుబ్బాక, ఫిబ్రవరి20 (తెలంగాణ పత్రిక):**

దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి, కూలీలకు రావాల్సిన వేతనాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ పని ప్రదేశంలో నీరు, నీడ, ప్రథమ చికిత్సపెట్టే తప్పనిసరి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ లేబర్ కార్డును తీసుకోవాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రమేష్ రెడ్డి, కనకయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, కడతాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ను పరామర్శించిన బక్కి వెంకటయ్య

**దుబ్బాక, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):**



మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కే. మహేష్ ను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవలే మహేష్ తండ్రి గంగయ్య రోడ్డు ప్రమాదం లో మరణించడంతో లింగుపల్లిలో మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండలానికి చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు సుకురి లింగం, తోట కమలాకర్ రెడ్డి, చెప్యాల సర్పంచ్ నరేష్, లింగుపల్లి సర్పంచ్ కె రమేష్, ప్రజా కళాకారులు చికోడ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## సువార్త ఉజ్జివ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు వరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ డివిజన్ శుభం గార్డెన్స్‌లో జరిగిన సువార్త ఉజ్జివ సభలు ముఖ్య అతిథిగా వచ్చిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ రామంతా పూర డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ హోసన్నా పెంత కోస్తు ఫేత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల సువార్త ఉజ్జీవ మహాసభలు శుభం గార్డెన్ లో దేవుడు మహిమ కరంగా జరిగించాడు. పాస్టర్ జాషువా సంఘ పెద్దలు అహరోను శోభన్‌బాబు జ్యోతి దాసు శ్యామల రావు ఇజ్రాయిల్ రమణ విల్లింబాబు ఎఫ్రాయ్ సంఘ విశ్వాసులు ఆధ్వర్యంలో మూడు రోజులు కూటములు మహిమ కరంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో బాబురావు, జంగయ్య, బుల్లెట్ అశోక్, సచిన్, కిషోర్ సన్నీ శివ నవీన్ శంకర్ నవీన్ చింటు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

- మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 మన ప్రజాశక్తి

రామంతాపూర్ డివిజన్ పరిధిలో దోమల బెడదతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు తక్షణమే స్పందించారు. గంధం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కొనుగోలు చేసిన కొత్త దోమల ఫాగింగ్ మిషన్లను (2)ఉప్పల్ సర్కిల్ ఆఫీస్ లో డెప్యూటీ కమిషనర్ రాజు కు అందజేయడం జరిగింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మాజీ కార్పొరేటర్ జోత్స్నా నాగేశ్వరావు కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రములో జిహెచ్ఎంసీ ఎంట మాలజీ ఎస్ సీ మాధవరెడ్డి డిఈ సాయి తరుణ్ ఏఈ భారతి బిఆర్ఎస్ నాయకులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి సురం శంకర్ చాంద్ పాషా తూట్ నరసింహ మనీష్ మద్దూరి శ్రీను ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి లడ్డు గౌతమ్ పవన్ ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 ఫిబ్రవరి

పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. కోల్చారం మండలం పోతన్శెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసు కున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టీ పద్ధతికి స్వస్తి పలికి, విషయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ, ఫోను, సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ విజేతలకు ఘన సన్మానం చేసిన హరీష్ రావు

పటాన్‌చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురంలోని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయంతో ప్రజల్లో భారత రాష్ట్ర సమితిపై ఉన్న నమ్మకం మరోసారి వెల్లడైందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఐదు మున్సిపాలిటీలకు చెందిన ఇన్‌చార్జీలు, చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్స న్లు, కౌన్సిలర్లను శాలువాలు,స్మారక చిహ్నాలతో సత్కరించారు. ఇంద్రేశం, గుమ్మడి దల, గడ్డపోతారం,ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీలకు చెందిన ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గుమ్మడిదల మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్‌కు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాగరాజు నాదెండ్ల నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాగరాజు నాదెండ్లను నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నాగరాజు నాదెండ్ల సంస్థలో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా నియమితులైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు"నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఛైర్పర్సన్ డాక్టర్. వ్యాస భట్ శ్రీవాణి చౌదరి మా నియామకానికి కృషి చేసిన జట్ల పద్మావతి జనరల్ సెక్రటరీ తెలంగాణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని స్పష్టం చేశారు బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. "సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకత తో పనిచేస్తానని వెల్లడించారు హక్కులు భంగమవుతున్న ప్రతిసారి తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తరఫున గట్టిగా స్పందించి అవసరమైన కార్యక్రమాలు చేపడతాన న్నారు. నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుంది," అని వారు అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితు లైన తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు నాదెండ్ల ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## రామంతపూర్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ మహనీయుల విగ్రహాల ఏర్పాటు





- ప్రభుత్వం విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని భారీ ఊరేగింపు
- బిజెపి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

రామంతపూర్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై మహనీయుల చరిత్రకారుల పోరాట యోధుల విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రామంత పూర్‌లో భారీ ఊరేగింపు మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రామంతపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం నుండి బీజేపీ శ్రేణులు, కుల సంఘాల నాయకుల ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడుటకొరకు దేశభక్తిని పెంపొందిం చేందుకు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు కోరకు డిమాండ్ చేసేందుకు ఈ ర్యాలీ అన్నారు. విగ్రహాల ఏర్పాటు వలన సేవాభావం దేశభక్తి, స్ఫూర్తిదాయకం పెరుగుతాయి. ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు రాకపోవడం వలన ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ ఊరేగింపు చేపట్టాం ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తే సరేసరి లేకపోతే రామంతాపూర్ హబ్సిగూడ ప్రజానీకం ఏకతాటి పై ఉన్నట్లు బంద్ ను కూడా చేపడతాం. ప్రత్యేక ఆందోళన నిర్వహిస్తాం అని అన్నారు.

## చిలుకానగర్‌లో బీఆర్ఎస్ కు భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాల, మాదిగ సంఘాల నాయకులు
- ఇక "బన్నాల పన్ను" చెల్లించాల్సిన అవసరం లేదు
- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరోసారి భారీ షాక్ తగిలింది. చిలుకానగర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు చిలుకానగర్ డివిజన్ కు చెందిన మాల, మాదిగల సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు పదేళ్ల బీఆర్ఎస్ దోపిడీకి విముక్తి. రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోపిడీ చేశారని పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం ముసుగులో బీఆర్ఎస్ నాయకులే దోచుకున్నారన్నారు.

"బన్నాల పన్ను" పేరుతో రూ.వందల కోట్ల దోపిడీ..

చిలుకానగర్ డివిజన్ లో మొన్నటి వరకు కార్పొరేటర్ గా చేసిన వ్యక్తి "బన్నాల పన్ను" పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడినట్టుగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైకోర్టు కాలనీ సమీపంలో రూ.100 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు. ఇదే కాదు ఇలాంటివి ఎన్నో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు రమణ, చెర్ల బలరాం, కొంద్ర రాములు, మారేపాక సాయిలు, పోలాటి కిష్టయ్య, కూరెల్లి యాదగిరి, రాంనర్సయ్య, సిహెచ్ ఐలయ్య, మారేపాక నాగయ్య, బి అంజయ్య, ఎస్ నరసింహ, పోడిశెట్టి కృష్ణ, ఎం శ్రీనివాస్, జి రాములు, ఎం శ్రీనివాసరావు, రవి, మురళి, బాబురావు, కనకరాజు, ఎల్ల స్వామి, రాజేందర్, సలేందర్, కోటి, కార్తీక్, భాస్కర్, వెంకటస్వామి, పోచయ్య, బాలకృష్ణ, రామకృష్ణ, మహేష్, రాములు, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, ఆగిటి ఆగం రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, కొంపల్లి బాలరాజు, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, లింగంపల్లి రామకృష్ణ, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, అమరేశ్వరి , సుశీలమ్మ , మంచాల రఘు,శ్రీరాములు, మహేందర్ ముదిరాజ్, గండికోట గణేష్, దుడుగుల శంకర్, అమర్, మోయినుదిన్, సత్యం, భాస్కర్ రెడ్డి, చంద్రయ్య, రాధాకృష్ణ, శ్రావణ్, జగన్, రవి, శివ , డేవిడ్, చాంద్ పాషా కిరణ్ ఒక చిలకనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాలిపెల్లిలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహణ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

ఈతరం యువజన సంఘం గాలిపెల్లి వారి ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 మరియు మార్చి 1 తేదీలలో ఉమ్మడి జిల్లా (గ్రామీన) స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను జెడ్పీహెచ్ఎస్ గాలి పెల్లి క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు యూత్ క్లబ్ అధ్యక్షులు ఎస్పి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోటీలలో పాల్గొనే జట్లకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15,000 ద్వితీయ బహుమతిగా రూ.10,000 తృతీయ బహుమతిగా రూ.7,500 నాల్గవ స్థానం పొందిన జట్టుకు రూ.5,000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సమయపాలన పాటిస్తూ, ఎంపైర్ నిర్ణయాలను గౌరవించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. పోటీల్లో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ స్వగ్రామానికి చెందిన వారై ఉండాలని, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. పాల్గొనే క్రీడాకారులందరికీ భోజన వసతి సహా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల జట్లు ఎస్పి. శ్రీనివాస్ గౌడ్ (9581518823), సాన బాబు పీఈటీ (9440350422),కె.శ్రీనివాస్‌యాదవ్ స్పోర్ట్స్ ఇంచార్జ (8186050 941) లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని కోరారు.

## డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

- అరుదైన కళాకారుడికి అభినందనలు
-వనస్థలిపురం ఇన్ స్పెక్టర్ మహేశ్

ఎల్బీనగర్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ):

తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళాకారుడిగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య అని వనస్థలిపురం పోలీస్ ఇన్ స్పెక్టర్ టి.మహేశ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పీఎస్ కు వచ్చి ఇన్ స్పెక్టర్ మహేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్ స్పెక్టర్ టి.మహేశ్ ప్రశంసించారు.



# జీవన్ రెడ్డికి అస్వస్థత కిమ్స్‌కు తరలింపు

**– పరామర్శించిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20

మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రులు హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయన వర్గానికి కౌన్సిలర్ టికెట్ల కేటాయింపు లోను, ఛైర్పర్సన్ ఎన్నిక విషయంలోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో పాటు ఆయన వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంతోకొంత ఇబ్బందికి గురయ్యారు. జగిత్యాల నియోజకవర్గంలో వివిద కార్యక్రమాల్లో పాల్గొని ఇంటికి చేరుకున్నారు.జీవన్ రెడ్డి అస్వస్థతకు గురికాగా వెంటనే సమీపంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన డాక్టర్ మరింత మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా జీవన్ రెడ్డి చికిత్స పొందుతున్నారు. పరీక్షించిన డాక్టర్లు ఆయనకు బ్లడ్ తక్కువగా ఉందని,అలాగే ఒత్తిడి గురవుతున్నారని చెబుతూ చికిత్స అందిస్తున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి పై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆస్థి అని పేర్కొంటూ ఆయన నూరేళ్లు ఆరోగ్యాంగా ఉండాలని, మంచి వైద్యం అందేలా చూస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.జీవన్ రెడ్డి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆందోళన కు



గురయ్యారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రెగ్యులర్ మెడికల్ చెకప్ లో భాగంగానే ఆస్పత్రికి వెళ్లారని, జీవన్ రెడ్డి ఆరోగ్యంగానే ఉన్నారని ఎవరూ ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం చౌదర్‌గూడ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ లింగం , ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, పాఠశాల పరిసరాలు, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసర ప్రాంతాలను విద్యార్థులు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, చెత్తను సరైన విధంగా వేరు చేసి పారవేశారు. కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రత వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, వ్యర్థాల వేరు నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులు వివరించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. సర్పంచ్ లక్ష్మీ లింగం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత అత్యంత అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఉప సర్పంచ్



ప్రేమ్ రాజ్ విద్యార్థుల సేవా భావాన్ని అభినందించి, గ్రామ ప్రజలు కూడా పరిశుభ్రతపై నిరంతరం దృష్టి పెట్టాలని కోరారు. గ్రామ మహిళలు, యువత మరియు పిల్లలు కూడా కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత పై తమ బాధ్యతను చాటి చెప్పారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం గ్రామంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను ప్రదర్శించగా, గ్రామ ప్రజల్లో పరిశుభ్రత పై మరింత అవగాహన పెరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులు తెలిపారు.

## అమీన్‌పూర్‌లో మినీ మేడారం సమ్మక్క-సారమ్మ దేవాలయంలో ఒడిబియ్యం, అన్నదానం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

మినీ మేడారం గా ప్రసిద్ధి చెందిన అమీన్పూర్ సమ్మక్కసారమ్మ దేవాలయంలో చైర్మన్ నీలం బిక్షపతి ఆధ్వర్యంలో అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మేడారం జాతర అనంతరం ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీ ప్రకారం అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలం బిక్షపతి కుటుంబ సమేతంగా పాల్గొని వడిబియ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. మేడారం జాతర తరువాత ఇదే విధంగా ఒడిబియ్యం సమర్పించి అన్నదానం నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

శుక్రవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ నందు జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డా॥ డి. లలిత కుమారి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (వరల్డ్ క్యాన్సర్ డే)ను నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సల్ కంట్రోల్(యుఐసిసి) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ముందస్తు నిర్ధారణ సమయానుకూల చికిత్స ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే క్యాన్సర్ బాధితులకు మానసిక, సామాజిక మద్దతు కల్పించడం అని అన్నారు.

**క్యాన్సర్ ఒక ప్రపంచ సమస్య**

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు విస్తరిస్తున్నాయి. జీవనశైలిలో మార్పులు, పొగాకు వినియోగం, మద్యపానం, అసమతుల్య ఆహారం, వ్యాయామం లోపం కాలుష్యం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని నివారణ ముందస్తు నిర్ధారణ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. మహిళలు రొమ్ము గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని అన్నారు. క్యాన్సర్ పై అవగాహన జీవన రక్షణకు మొదటి అడుగు" అనే సందేశంతో, మనమందరం కలిసి క్యాన్సర్‌ను ఎదుర్కొని, బాధితులకు మద్దతుగా నిలుద్దాం. సమయానికి నిర్ధారణ, సరైన చికిత్స మరియు ధైర్యం ఉంటే క్యాన్సర్‌ను జయించవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ జీఎం కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగస్తులు క్యాన్సర్ పై అడిగిన సందేహాలను నివృత్తి పరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి తో పాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపర్డెంట్ ఏం పరశురాములు, మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి లలిత కుమారి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## విబిజి రామ్ జి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- నూతన ఉపాధి హామీ పథకం దుష్ప్రచారాలను నమ్మొద్దు
- వికసిత భారత్ లక్ష్యంగా పనీ చేయలి
- మోడీ నాయకత్వాన్ని బలపరచాలి
- మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20

నూతన ఉపాధి హామీ పథకం దుష్ప్రచారాలను నమ్మొద్దు అలాగే వికసిత భారత్ లక్ష్యంగా పనీ చేయలి. మోడీ నాయకత్వాన్ని బలపరచాలి అని –మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావు గారి సూచన మేరకు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన ఉపాధి హామీ పథకం గురించి దుష్ప్రచారాలను నమ్మొద్దు మోడీ నాయకత్వాన్ని బలపరచాలి వికసిత భారత్ లక్ష్యంగా వి బి జి రామ్ జి అనే చట్టానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, రామయపేట కౌన్సిలర్ శంకర్ గౌడ్, మెదక్ జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు,నగేష్ ,వేణు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ టోర్నమెంట్ సంగారెడ్డి జిల్లా బాయ్స్ జట్టు హెడ్ కోచ్‌గా అమీన్‌పూర్‌కు చెందిన కె. పాండు ఎంపిక




పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర స్థాయి 'సీఎం కప్' కబడ్డీ పోటీలకు సంగారెడ్డి జిల్లా బాలుర జట్టు హెడ్ కోచ్‌గా అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధికి చెందిన కె. పాండు ఎంపికయ్యారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో ఈ నెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించనున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తం గా ఉన్న 33 జిల్లాల జట్లు తలపడను న్నాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్‌జీఎఫ్ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ కె. పాండును ప్రత్యేకంగా అభినందించారు. అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన క్రీడాకారుడు జిల్లా జట్టుకు హెడ్ కోచ్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక నాయకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కె. పాండు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా ఎస్‌జీఎఫ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా జట్టును పటిష్టంగా తీర్చిదిద్దామని,టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక నేతలు పాల్గొని పాండుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో 9కోట్ల .80 లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్, అండర్ డ్రైనేజీ పనులకు అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వం అభివృద్ధి పనులకు ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ దశలవారీగా పరిష్కారం చూపిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## 82 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..

– మెదక్ ఎంపీ రఘునందన్ రావు.



దుబ్బాక, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):

అక్బర్‌పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ పుట్టిన ఊరుకు ఋణం తీర్చుకోవాలనే ఆకాంక్షతో ఎన్ఆర్ఈజిస్ నిధులతో 82 లక్షల రూపాయలతో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు. ఇది తనకు అపార సంతోషాన్నిస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ భాను ప్రసాద్‌తో కలిసి గ్రామంలో పర్యటించి ఎంపీ, నూతన గ్రామపంచాయతీ కట్టడం తోపాటు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. అంతకుముందు పక్కనే ఉన్న పాఠశాలలో విద్యార్థులను కలిసి "నేనెవరో తెలుసా అని అడిగారు. విద్యార్థులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు అంటూ గుర్తుపట్టగా, సానుకూలంగా స్పందించి స్పోర్ట్స్ దుస్తులు ఇస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ గ్రామపంచాయతీకి ఎన్ఆర్ ఈజీఎస్ నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 3వ తరగతి చదువుతున్న విద్యార్థి వరుణ్‌కు వినికిడి లోపం ఉండడంతో తన సొంత ఖర్చుతో 6లక్షల విలువైన మిషన్ (హెరింగ్ ఏడ్) అందించారు. పుట్టిన ఊరు ఋణం తీర్చుకోవడం పూర్వజన్మ సుకృతమని, గ్రామస్తుల పలకరింపులు సంతోషాన్నిస్తున్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత యువసేన అగ్నివీర్ వాయుఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 పోస్టర్ ఆవిష్కరణ ఇండియన్ ఎయిర్ ఫోర్స్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక:

భారత వాయుసేన అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ2026 పోస్టర్ ఆవిష్కరణ. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌ఆధ్వర్యంలో నిర్వహించనున్న అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ2026 పోస్టర్‌ను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ పి. అశోక్ కుమార్ ఆయన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సేవకు అంకితభావం తో ఉన్న యువతకు భారత వాయుసేనలో చేరడం ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో వాయుసేనలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలనిఆయనఆకాంక్షించారు. క్రమశిక్షణ, నైపుణ్యం, దేశ భక్తి లక్షణాలను పెంపొందించుకునే ఉత్తమ వేదికగా అగ్నివీర్ వాయు సేవ నిలుస్తుందని తెలిపారు. యువత శారీరక దారుఢ్యం, విద్యార్హతలు, అర్హత ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకొని ముందుగానే సన్నద్ధం కావాలని సూచించారు. ప్రభుత్వం యువతకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హత గల అభ్యర్థి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్. మహిపాల్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి కె. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు లకు సన్మానం.



కోదాడ : ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)

ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటేశ్వర్లు టీచర్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు లను శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపిన ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరీ పర్వతాలు,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు. రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కాంపాటి పుల్లయ్య, గంధం బుచ్చారావు ,కలకొండ సైదులు, కుర్రి నాగరాజు,కుడుముల రాంబాబు,అన్నేపాక మహేష్, పిడమర్తి గాంధీ ,గడ్డం ఏసు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గంతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అమీ



– టీజీఐ ఐ సీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి కలెక్టర్ను కలిసిన సంగారెడ్డి నూతన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు



సంగారెడ్డి ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డిలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాల్కవర్గ సభ్యులు ఈరోజు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, మరియు కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియ జేశారు. మరియు టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్కు వివరించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్కు వివరించారు. మెరుగైన పారిశుద్ధ్యం, ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్‌లో పనులు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ల వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతి యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వై చైర్పర్సన్ షఫీ ఆఫీస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోష్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్ గుర్రం ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక :



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మారై, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులు, ఎమ్మారై, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ పై కలెక్టర్ సమీక్ష జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలనిసూచించారు. నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు తదితర సివిల్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సీలింగ్, ఏసీ ఫిట్టింగ్, విద్యుత్ సరఫరా, కంప్యూటర్ మార్పులు తదితర పనులను పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సిటీ స్కాన్ యంత్రం ప్రారంభమైనప్పటికీ టెక్నీషియన్ కొరత కారణంగా సేవలు అందుబాటులోకి రాలేదని,వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా సిటీ స్కాన్ టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను ప్రారంభించాలని సూచించారు.ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆఫ్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి 5పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైన నేపథ్యంలో గదులను గుర్తించి నీటి, విద్యుత్, ఏసీ తదితర సౌకర్యాలతో నూతన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలుగు దిక్కుల చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను సరైన విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆస్పత్రికి మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో నీ ఘనంగా సన్మానించిన రాంపూర్ సర్పంచ్

తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 20 బోధన్ మండలం:



బోధన్ మండలం రాంపూర్ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభకు విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), నీ గ్రామ సభలో సర్పంచ్ డోలే సాయికుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మండల అధికారి చేసే సేవలకు గ్రామ అభివృద్ధిలో వారి సహకారానికి గుర్తింపుగా. గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్ ఎంపీడీవో నీ శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రాబోయే ప్రణాళికలు మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గ్రామసభ, గ్రామ అభివృద్ధిలో మండల అధికారుల సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలో సర్పంచ్ డోలే సాయికుమార్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ,వార్డ్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

'రెడ్డి', 'రావు' ఎవరైనా తమ కాళ్ల వద్దకు రావాల్సిందేనని ఇటీవల మజ్లిస్ పార్టీ శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై బీజేపీ శాసన సభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. అక్బరుద్దీన్ హిందువుల పట్ల హీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల కారణంగా చాలామంది కులాలుగా విడిపోయారని, ఇది మజ్లిస్ పార్టీకి చులకన అయిందని అన్నారు. కానీ ఇప్పుడు తామంతా కులాలను మరిచిపోయి హిందువులుగా మారుతున్నామని అన్నారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులంతా ఏకమవుతున్నారని అన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అలాంటి విమర్శలు చేస్తే చీము నెత్తురు లేని హిందువులకు తెలిసి వస్తుందని అన్నారు. హిందువులు పాములు అని అక్బరుద్దీన్ విమర్శలు గుప్పించారని, అదే నిజమైతే మీరు మూడు కోట్ల నుంచి 20 కోట్లకు వచ్చేవారా? అని నిలదీశారు. అసలైనా పాములు ఒవైసీ లాంటివారేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అక్కడ హిందువులను పాములై కరుస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఒవైసీ సోదరులు ఎప్పుడూ హిందువులకు, హిందుత్వానికి వ్యతిరేకంగా ఉంటారని ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రెడ్డి అయినా, రావు అయినా తమ వద్దకు రావాల్సిందేనని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రుల వద్దకు మేం వెళ్లమని, వారే మా వద్దకు వస్తారని అన్నారు. పనులు కావాలన్నా, సీఎం కావాలన్నా మా మద్దతు ఉండాల్సిందే అన్నారు. ఒవైసీల మద్దతు లేకుండా రాజకీయాలు చేయడం సాధ్యం కాదని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి తమ పార్టీకే ఉందని అన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 20 బోధన్ మండలం:**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యచరణలో భాగంగా ఈ కార్యక్రమం బోధన్ పట్టణం రాకాసిపేట్ ప్రసన్నాం జనేయ టెంపుల్ పక్కన గల ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏ ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నుండి విచ్చేసిన ట్రైనర్ సునీత గారు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషిం చాలని సూచించారు. పిల్లల వయస్సు నిర్ధారణలో తప్పుడు ఆధార్, పాన్ కార్డులు సమర్పించే ఘటనలు పెరుగుతున్నాయని, బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని మత పెద్దలు గుర్తించి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.మత పెద్దలకు వారి పాత్ర గురించి అవగాహన కల్పించారు.సమాజం వారిని విశ్వసి స్తుందని,వారి మాట ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.18 సంవత్సరాలు నిండక ముందే పిల్లలు శారీరక మానసికంగా ఎదగరని వివరించారు.బాల్య వివాహం చేసిన ఆడపిల్లలు ఎదుర్కొన్న సమస్యలను ఉదాహరణలతో వివరిం చారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం కఠిన శిక్షలు ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంలో డి హెచ్ ఈ డబ్ల్యూ జిల్లా సమన్వయకర్త స్వప్న గారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనలో మహిళాశిశు సంక్షేమ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. 18



సంవత్సరాలు పూర్తవని అమ్మాయి కి 21 సంవత్సరాలు పూర్తవని అబ్బాయికి పెళ్లి చేసినట్లయితే అది చట్టరీత్యా నేరం ఆ పెళ్లి చేసిన వారికి ప్రోత్సహించిన వారికి పురోహితులకు పాస్టర్లకు ఖాజీలకు ఫోటోగ్రాఫర్స్ కి పందిరి డెకరేషన్ చేసిన వారికి డీజే వారికి చివరికి ఆ పెళ్లికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్ష అర్హులు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఒక లక్ష రూపాయల జరిమానా కూడా విధించడం జరుగుతుందనీ వివరించి వీటిని పూర్తిగా నిర్మూలించడంలో మత పెద్దల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య గారు అంగన్వాడి టీచర్ లో మూడు మతాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యువ కిశోర బాలురకు లింగ సమానత్వం పై శిక్షణ కార్యక్రమం

**తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 20 బోధన్ మండలం:**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా, మహిళాశిశువయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా బోధన్ ప్రాజెక్ట్ పరిధిలోని లో గల మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ స్కూల్‌లో యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఆర్ ఎడ్యుకేషన్ ట్రైనర్ అపర్ణ మేడం గారు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశాలను ఉదాహరణలతో వివరించి, యువ కిశోర బాలురలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. లింగ వివక్షతను విడదం లో వారి యొక్క పాత్ర తెలియజేసారు .ఈ శిక్షణ కార్యక్రమంలో బాలురుబాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు మరియు బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అలాగే బాల్యవివాహాలు, బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యల పై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకు



రావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణ ద్వారా యువ కిశోర బాలురలో సానుకూల దృక్పథం పెరిగి, లింగ సమానత్వాన్ని పాటించే సమాజ నిర్మాణానికి వారు తోడ్పడతారని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ జైపాల్ సార్ గారు మరియు టీచర్స్ విద్యార్థులు డి.హెచ్ ఇ డబ్ల్యు సిబ్బంది పుష్ప గారు పాల్గొన్నారు.

# కె.వి.ఆర్ అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకోవాలి కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**భిక్కనూరు ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపరి భీమ్ రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పై కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భిక్కనూరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు,ఎమ్మెల్యే పై మాట్లాడుతూ నువ్వు అధికారంలోకి రావడానికి నీమేనిఫెస్టోలో రూపొందించిన ఒక్కహామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి ప్రజల ఓటుతో అధికారం పొంది, నియోజకవర్గంలో 150 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేస్తానని అధికారం వచ్చే ముందు చెప్పావు రైతుల కోసం కల్లాలు నిర్మిస్తానని హామీ ఇచ్చావు వాటి నిర్మాణం ఎక్కడ పోయింది,ఇలా చెప్పుతూ పోతే నువ్వు ప్రజలకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా ఇప్పటికి పూర్తి చేయలేదు అని ఏద్దేవచేశారు, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి మా నాయకుడు షబ్బీర్ అలీని విమర్శించే సంస్కారం నీకు ఎక్కడిది,కులమతాలకు అతీతంగా అభివృద్ధిని చేస్తున్న మా నాయకుడు ప్రజల పక్షాన ఇప్పటికీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు, ఎమ్మెల్యే రెండేళ్ల పాలనని ఎండగట్టారు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ తప్ప వేరే దేనికైనా పని చేశావా గత పాలనలో అధికారులు బానిసలుగా పనిచేశారు, కానీ మాది ప్రజా ప్రభుత్వం



ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చాం ఇదే అసలైన ప్రజాపాలన అని స్పష్టం చేశారు నీ అసమర్ధవల్లే "ఇంటిగ్రేటెడ్ కాలేజ్" తరలిపోయిందని, మహిళా కౌన్సిలర్ల ముందే అసభ్యంగా మాట్లాడడం నీ సంస్కారానికి నిదర్శమని మండిపడ్డారు. ఈ క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్,పట్టణ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి,పెద్దపచ్చగారి మహిపాల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భిక్కనూరు గ్రామసభలో ప్రజా గర్జన

**భిక్కనూరు ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలో పలు రసాయన కంపెనీలు విస్తరణ పై గ్రామసభలో ప్రజలు తమ అగ్రహాన్ని స్పష్టంగా వెలిబుచ్చారు,ఎం,ఎస్,ఎన్ కంపెనీకి భూమి కొనుగోలులో భాగంగా అవర్ణలో అసైన్డ్ భూములు సుమారు 14ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని యువకులు ఆరోపించారు,జిపిఓ స్పందిస్తూ ప్రజలు రాత పూర్వకంగా మెమోరండం ఇస్తే సర్వేయర్ ను పిలిపించి కొలతలు వేసి పూర్తి వివరాలు తెలియజేస్తాం అని హామీ ఇచ్చారు,ఇక కొత్తగా ఏర్పాటు చేస్తున్న "జెన్ జడ్" పరిశ్రమకు కనీసం గ్రామపంచాయతీ అనుమతులు కూడా పూర్తిస్థాయిలో లభించకముందే ఈ పరిశ్రమ నిర్మాణం పనులు చేపట్టడంపై ప్రజలు అగ్గిమీద గుగ్గిలమయ్యారు, వెంటనే నిర్మాణ పనులు నిలుపుదల చేయాల్సిందిగా ముక్తకంఠంగా కోరారు, ఒకప్పుడు కేవలం వ్యవసాయ ఆధారిత గ్రామమైన భిక్కనూరు ఇప్పుడు రసాయన యంత్రాల తయారీకి కేంద్రంగా మారుతుంది అనుబంధ సంస్థలు చేరడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక "డేట్ జోన్"(నివాసయోగ్యం కానీ ప్రాంతం)గా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు,ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లే ప్రసక్తే



లేదు కంపెనీవల్ల గ్రామానికి నష్టం జరుగుతోందని మీరు భావిస్తున్నారు కాబట్టి మీనిర్ణయానికి మా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలిపారు,రసాయనేతర పరిశ్రమలకు స్వాగతిస్తామని పేర్కొన్నారు,సభలో ప్రజలు బాధితులపై అవుతున్న కేసుల గురించి నిలదీయగా పాలకవర్గం తమకు అండగా ఉండాలని కోరారు దీనిపై ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి స్పందిస్తూ అనుమతులు లేకుండా చిన్నపని చేసిన అడ్డుకుంటామని హామీ ఇచ్చారు,వాడి వేడిగా జరిగిన చర్చలో ఫ్యూజన్ కంపెనినీ పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రజలు సంతకాలు చేసిన తీర్మానపత్రాన్ని గ్రామసభలో ఆమోదించింది.

# మహిళాల ఆర్థికాభివృద్ధికీ మహిళా సమైక్య భవనాలు తోడ్పాటు

**- సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**

**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 20:(తెలంగాణ పత్రిక)**

మహిళాల ఆర్థికాభివృద్ధికీ గ్రామ మహిళా సమైక్య భవనాలు తోడ్పడతాయాని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో రెండు భవనాలకు ఏఈఈ శ్రీకాంత్ తో కలిసి భూమిపూజ చేశారు.ఎంజీఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.20 లక్షలతో ఈ రెండు భవనాలు నిర్మితమవుతాయి. గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు భవాని,వివోఏలు వెంకటలక్ష్మీ,జ్యోతి,రాణి తదితరులు పాల్గొన్నారు.



# జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో చేప పిల్లలను వదిలిన కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20**

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు వద్ద బ్యాక్ వాటర్ లో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల ప్రకారం టిపిసిసి కల్లుగీత సెల్లు రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్ మత్స్యశాఖ ఏడి లక్ష్మప్ప మున్సిపాలిటీ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి వైస్ చైర్మన్ రాధా అరుణ్ గార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎనిమిది లక్షల చేప రొయ్యల పిల్లలను జూరాల ప్రాజెక్టులో వదిలేశారు ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర టీపిసిసి కల్లుగీత సెల్లు రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఎనిమిది లక్షల చేప రొయ్యల వదిలేసామని మత్స్య కార్మికులకు ప్రభుత్వము ఎంతో తోడ్పాటు అందిస్తుందని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గత ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో మూడు మునిసిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారన్నారు

# బోధన్ మున్సిపల్ చైర్మన్ ని గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



**తెలంగాణ దినపత్రిక: ఫిబ్రవరి 20.బోధన్ మండలం:**

బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తూము పద్మ శరత్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులైన నరేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ ఐకాన్ అల్లె రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, రఫీ,నరేష్ గౌడ్, విశ్వనాథ్ నూతన చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి నీ ఘనంగా గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకుల మార్కెట్ కమిటీ చైర్మన్.చీల శంకర్ అల్లె రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ బృందం: అశోక్, రఫీ, నరేష్ గౌడ్. విశ్వనాథ్, మాజీ ఎంపీటీసీ శివ, ఎడపల్లి ఫరాన్ ప్రభాకర్, ప్రవీణ్ నాయక్ తదితరులు. పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏమ్మెల్యే కేవిఆర్



**భిక్కనూరు ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కోశాధికారి రెడ్డిగారి రమేష్ రెడ్డి తల్లి అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించింది ఈ విషయం తెలుసుకున్న బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ రెడ్డి, కామారెడ్డి కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం ఎమ్మెల్సీ యం సి కోటిరెడ్డి

**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 20:(తెలంగాణ పత్రిక):-**



నల్లగొండజిల్లా ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది నుండి మంజూరైన 14 లక్షల 71000ల చెక్కులను పంపిణీ చేసిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ రవికుమార్ నాయక్, చల్ల కోటేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జలీల్, కృష్ణ నాయక్,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## పి ఎం శ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య వాతావరణం కల్పించాలి



వరంగల్ జిల్లా/దుగ్గొండి: ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి లోని పీఎం జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి, పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలురుబాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు మరియు పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు. నూతనంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వంటశాల ప్రదేశాన్ని ఖాళీ చేసి శుభ్రపరచి అంగన్వాడీ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. వంటశాల సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ విద్యార్థుల భోజనానికి సద్వినియోగం చేయాలని తెలిపారు.బాలికల మరుగుదొడ్లకు సౌకర్యవంతమైన మార్గం నిర్మించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తాగునీటి సదుపాయాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సైన్స్ ల్యాబ్‌కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యం కల్పించాలని, అన్ని కిటికీలకు మెష్ అమర్చాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలన్నారు. సైన్స్ ల్యాబ్ ఏటీఎల్ ల్యాబ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, "ఒక విద్యార్థి ఒక మొక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సందర్శనలో గుర్తించిన లోపాలను ఒక వారం లోపు సరిచేసి, ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను సమర్పించాలని ప్రధానోపాధ్యా యునికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రధానోపాధ్యులు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అవమానం భరించలేకనే పార్టీ మార్పు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.

నర్సంపేట ఫిబ్రవరి తెలంగాణ పత్రిక




కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు టికెట్ ఇవ్వకపోతేనే పార్టీ మారుతారా అంటూ మా మీద దుష్ప్రచారం చేయడం జరుగుతుందని కావున పార్టీ మార్పుగల కారణాలు తమ అందరికీ తెలియాలని ఈరోజు సోషల్ మీడియా ముఖంగా మాట్లాడడం జరుగుతుందని అన్నారు..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ :-మేము బిఆర్ఎస్ పార్టీకి మరియు 18వ వార్డు ప్రజలకు నిరంతరం సేవలు అందించడం జరిగింది అని అన్నారు..అందులో భాగంగా మున్సిపల్ ఎన్నికలో 18వ వార్డు కౌన్సిలర్ సీటు మాకు కేటాయించాలని పలుమార్లు మాజీ ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లడం జరిగింది అని అన్నారు.ఒక రోజు ఎన్జీవోఎస్ కాలనీ పెద్దలను మాజీ ఎమ్మెల్యే దగ్గరికి తీసుకు వెళ్లగా వారి అందరి సమక్షంలోనే మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తే ఓట్లు పడతాయా,ప్రజల కాళ్లు మొక్కుతే ఓట్లు పడతాయా అని మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది అని తెలిపారు..ఆయన కానీ మరుసటి మరోసారి మాజీ ఎమ్మెల్యే గ్రీన్ రిసార్ట్లో ఉండగా వారిని కలవడానికి మా కుటుంబ సభ్యులం కలిసి వెళ్లడం జరిగింది అని..మాజీ ఎమ్మెల్యేను కలిసిన తరుణంలో పక్కన తక్కలపల్లి రవీందర్ రావు,మాజీ ఎమ్మెల్యే పిఏ రాజు ఉన్నారు వారి సమక్షంలో మాకు ఎలాగైనా టికెట్ కేటాయించాలని మా కుటుంబ సభ్యులం వారి కాళ్ళ మీద పడ్డామని అని అన్నారు..మాజీ ఎమ్మెల్యే వెంటనే గన్ మెన్ పరమేష్ ను పిలిపించి ఇలాంటి వాడిని లోపలికి ఎందుకు పంపించావ్ మరోసారి వీళ్ళు వస్తే లోపలికి పంపించకు అని గన్ మెన్ ను హెచ్చరించడం జరిగింది అన్నారు..ఆయన కానీ జరిగిన అవమానాన్ని భరించి,బాధను దిగమింగు కొని అదే రోజు సాయంత్రం మరోసారి కలవడానికి వెళ్లగా వారు వస్తే లోపలికి పంపించద్దని చెప్పగా..వారునీ నేను కలవను అని చెప్పడం జరిగింది..కేవలం డబ్బుకు అమ్ముడుపోయి..మమ్మల్ని అన్ని రకాలుగా అగౌరపరచడం జరిగింది అని అన్నారు..టికెట్ ఇవ్వకపోయినా పర్లేదు కానీ,మనిషిని గౌరవించని చోట ఉండి,బానిస బతుకు బతకడం ఎందుకని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు..ప్రజాసేవ చేయకుండా, ఎన్నికల సమయంలో నోట్ల కట్టల డబ్బులు పట్టుకొస్తే ఓట్లు పడతాయా మాజీ ఎమ్మెల్యే తెలియచేయాలి అని అన్నారు..మాకు టికెట్ రాకుండా చేసిన కొంత మంది బిఆర్ఎస్ నాయకులకు భగవంతుడు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలతో సరైన బుద్ధి చెప్పించాడని అన్నారు..మున్సిపల్ ఎన్నికల్లో పెద్ది సుదర్శన్ రెడ్డికి నర్సంపేట ప్రజానికం కర్ర కాల్చి వాత పెట్టడం జరిగింది అని అన్నారు..పార్టీ కోసం కష్టపడిన మమ్మల్ని వెన్నుపోటు పొడిచి నడిరోడ్డులో నిల్చబడితే.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మమ్మల్ని ఆదరించి వారి హక్కున చేర్చుకున్నారు అని తెలిపారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో 18వ వార్డు ప్రజలకు ఎల్లవేళల సేవలందిస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా చేస్తామని, 18వ వార్డును అద్భుతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు..మరోసారి నర్సంపేట గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండే..మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై దొంతి మాధవ రెడ్డి గారు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు అని తెలిపారు..మాలాంటి పేదవాళ్లను మోసగించిన పెద్ది సుదర్శన్ రెడ్డిని భగవంతుడు కూడా క్షమించడు అని అన్నారు..నేను మాట్లాడిన ప్రతి మాట భగవంతుని సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని అన్నారు..ఇక ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా మీద దుష్ప్రచారలు మానుకోవాలని అన్నారు.

# ఓవైపు కోతులు..మరోవైపు కుక్కలు..

- బయట ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- నియంత్రణ చేపట్టాలని ప్రజల ఆవేదన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తోపాటు పలు గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు,కోతులు దాడి చేస్తాయని బెదిరి పోతున్నారు.ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో వీధులలో తిరుగుతూ ప్రజలపైకి దూకుతున్నా యి.దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు అటవీ ప్రాంతాలలో ఉండాల్సిన కోతులు నివాస ప్రాంతాలకు వచ్చి గృహాల ను గుల్ల చేస్తున్నాయని మహిళలు అంటున్నారు.గతంలో ఇదేతరహాలో కోతులు తిరగ్గగా మండల కేంద్రంలోనీ ప్రజలు సొంత డబ్బులతో కోతులను పట్టి దూర ప్రాంతాలకు చేరవేసి కొంత వరకు కోతుల బెడద నుండి కొంత విముక్తి కల్పించారు కానీ ప్రస్తుతం గ్రామాల్లో మళ్లి కోతుల గుంపులు పెరిగిపోయాయి ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు భయంతో బయటికి రాలేని పరిస్థితి ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకొవచ్చు.ఒక వైపు కోతుల బెడద అయితే మరో వైపు కుక్కల గుంపు తోడైంది.కుక్కలు కూడ పదుల సంఖ్యలో భౌ..భౌ.. అంటూ ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి.ఇప్పటికే పలు గ్రామాల్లో కుక్క దాడిలో గాయాలైన ఘటనలు అనేకం ఉన్నాయి ఇలాంటి ప్రాణహాని జరగకముందే ఆయా గ్రామపంచాయతీ పాలకవర్గముతో పాటు అధికారులు స్పందించి కోతులను,కుక్కలను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో వదిలేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్ల మీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వాటి నివారణ కోసం చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు అధికారులకు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి

- ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి
- పచ్చని పొలాలతో కళకళలాడాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కామారెడ్డి ,ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




ఆయిల్ ఫామ్ పంటను పండించుటకు రైతులు ముందుకు వచ్చి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఈ పంటను వేయడానికి రైతులు ముందుకు వచ్చే విధంగా అధికారులు రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాపాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందుస్థాన్ కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో NMEO-OP పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది. మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి. సంస్థ ప్రత్యేక పథకం కింద, పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/- ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందుస్థాన్ అన్ లివర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఆయిల్ ఫాం పై రైతులు మాట్లాడుతూ తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఐక్యత నీతి సేవా భావాలను పెంపొందించిన మహానుభావుడు





- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్ జిల్లా/నర్సంపేట/ ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవరంలో సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి సమాజంలో ఐక్యత, నీతి, సేవా భావాలను పెంపొందించిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ చూపిన మార్గంలో సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని బంజారా సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఉమారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం

కామారెడ్డి ,ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ హై స్కూల్ కృష్ణాజివాడి స్కూల్ లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ గిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ తేజ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణ తేజ ఏ ఎం బి ఐమాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీ గిరి మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ




కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ ని వెంటనే ప్రవేశపెట్టలనీ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి

- ఈ బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 20:(తెలంగాణ పత్రిక):-

వచ్చే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించడంతో పాటు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని కోరుతూ బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీల బడ్జెట్ను 20వేల కోట్లు పెంచుతామని, మహాత్మ జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిందని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కామారెడ్డి హామీని అమలు చేయడం లేదని ఆయన అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలో నైనా బీసీ సబ్ ప్లాన్ తెచ్చి బీసీలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, లవన్ కుమార్,



వెంకటేష్, సుదర్శన్, రవి, అశోక్ బాలు, సందీప్, సంతులాల్, ధర్మయ్య, కిషన్, రాజేష్, మహేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ గా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీలక్ష్మి రామానంద్ గంధం నరేందర్

- చైర్పర్సన్ గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్
- వైస్ చైర్మన్ గా గంధం నరేందర్ నూతన పదవి బాధ్యతలను చేపట్టారు

నర్సంపేట ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పదవి బాధ్యతలను చేపట్టడం జరిగింది. నర్సంపేటమున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజు వేద పండితుల మధ్య పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించడం జరిగింది..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ.. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం అని అన్నారు..ఎలాంటి బెషజలం లేకుండా నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు అన్ని రకాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలియచేశారు..నర్సంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా నర్సంపేట పట్టణ ప్రజలందరికీ




కృతజ్ఞతలు తెలియచేశారు.

# మెదక్‌లో ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడోత్సవాలు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20

రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను నేడు మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం లో ప్రారంభించారు. రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి విచ్చేసిన సుమారు 700 మంది క్రీడాకారులు క్రీడోత్సవాలలో పాల్గొనడం జరిగింది. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మెదక్ జిల్లా రమేష్ గంగాల కార్యక్రమానికి సబాధ్యక్షత వహించారు.క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు యం. నగేష్ అడిషనల్ కలెక్టర్ విచ్చేసి క్రీడోత్సవాలను ప్రారంభించడం జరిగింది. మరియు మహేందర్ అడిషనల్ఎస్పి విజయ జిల్లా విద్యాధికారిని రాజిరెడ్డి జిల్లా సైన్స్ అధికారి సాఫ్ట్బాల్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శోభన్ బాబు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస రావు మాధవ రెడ్డి మధు సుధన్ శ్రీకాంత్ మధు శ్యాంసుందర్ తదితరులు




కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడే కొడవటంచలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ పున: ప్రతిష్టాపన....
- శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా పున ప్రతిష్టాపన"
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ " ముఖ్య అతిథులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ పున:ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఉదయం 10:25నిమిషాలకు శ్రీ శ్రీ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ పున ప్రతిష్ట చేయబడును. కావున ఇట్టి పున ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామిచేతల మీదుగా పున: ప్రతిష్ట జరుపబడును.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు: తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు అన్ని శాఖల మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు విచ్చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమాన్ని భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మరియు ఆలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్ రావు ప్రతిష్టాపన చేయ బడును, కావున నియోజకవర్గ ప్రజలు మేధావులు భక్తులు అన్ని విభాగాల అధికారులు పార్టీలకతీతంగా జిల్లా మండల గ్రామస్థాయి వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు విచ్చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు దీవెనలు పొందాలని నియోజకవర్గ ప్రజలు అన్ని మండలాల ప్రజలు మేధావులు కార్యక్రమానికి హాజరు కావాలని ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ లో పలువురుకి భాద్యతలు అప్పగింత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20,(తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం బిజెపి సంస్థగత నియామకంలో భాగంగా శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో పలువురిని నియమించారు. బీసీ మోర్చా అధ్యక్షులు గా నల్ల రవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ముల్కల్ల కుమార్,ఉపాధ్యక్షులుగా నల్లపు రమేష్, ఉష్కమల్ల రాజేంద్రప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షులు భైరం లక్ష్మి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అంకం సంగీత,కార్యదర్శులు అంకం మనోజ్,అక్కిరెడ్డి వెంకటేష్,కార్యదర్శి కుడిమెల తిరుపతి, బిసి మోర్చ అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండేల స్వాతి,ఉపాధ్యక్షురాలు కోటగిరి స్వాతి, సోషల్ మీడియా కన్వీనర్ జగ్గీత్ సింగ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కోడి రమేష్, రాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల జోరు.. మద్యం మత్తులో యువత..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20



పల్లెలు భారతదేశానికి పట్టుకొమ్మలాంటివని పెద్దలు అంటుండేవారు కానీ నేడు మద్యం మత్తులో యువత తాగి ఊగుతుంటే గ్రామాలలో ఉన్న బెల్టు షాపులను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఆర్థికంగా కుటుంబాలు నష్టపోయి చావు బతుకులతో కాలం గడుపుతున్న కుటుంబాలు ఎన్నో సంపాదించిన దాంట్లో సగభాగం మద్యంకే ఖర్చు చేస్తున్న కుటుంబాలు అనేకం మండల కేంద్రంతో పాటు ఏ గ్రామంలో చూసిన ఊరికి 5 బెల్ట్ షాపులకు తగ్గకుండా సూర్యోదయం కాకముందే మొదలు కొంటే సూర్యాస్తమయినా గాని వదలని మందుబాబులు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏనాడు ఏ గ్రామాన్ని సందర్శించిన దాఖలు లేవని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా బెల్ట్ షాపులను తొలగించి గ్రామాలలో ఉన్న యువతకు విముక్తి కల్పించాలని ఆయా బాధిత కుటుంబాల సభ్యులు కోరుకుంటున్నారు.

# నిజానిజాలు తేల్చుదాం ఆధారాలతో రండి

- కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే కేవీఆర్ సవాల్


కామారెడ్డి, ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ కళాశాల భూముల విషయంలో నిజాలు నిగ్గు తేలుద్దామని ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆధారాలతో రావాల ని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీమధ్య కొనసాగుతున్న అవినీతి ఆరోపణలు రచ్చకెక్కాయి. గత నాలుగు రోజులుగా కామారెడ్డిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇరువర్గాలు చర్చకు సిద్ధమని, సమయం, స్థలం చెప్పాలని సవాళ్లు చేసుకున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో కామారెడ్డి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. తాజాగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మరొక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన భూములు అరోరా కళాశాలకు ధారాదత్తం చేశారని, సరస్వతి శిశుమందిర్, అరోరా కాలేజ్ విషయంలో కాంగ్రెస్, నాయకులు చేసిన ఆరోపణల పై తాను చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే ప్రకటించారు. ఆధారాలతో సహా శనివారం ఉదయం 10 గంటలకు సరస్వతి శిశుమందిర్ వద్దకు వస్తున్నట్టు ఆయన తెలిపారు.

# సైబర్ నేరాల పై అవగాహన

సదాశివనగర్, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):



విద్యార్థులు ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాల్లో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని పోలీస్ కళాబృంద సభ్యులు సూచించారు. శుక్రవారం సదాశివ నగర్ మండలం మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే వాటిపట్ల జాగ్రత్త వహించాలన్నారు.బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నా మని, తమ ఏటీఎంలు బ్లాక్ అయ్యిందని, ఓటీపీ నంబర్ చెప్పాలని కాల్స్ చేస్తుంటారని, అలాంటి వాటికి స్పందించకూడదని సూచించారు. లాటరీలో గిఫ్టులు వచ్చాయని, అందుకు కొన్ని డబ్బులు కట్టాలని చెబుతూ ఉంటారని, వాటిని కూడా నమ్మొద్దని సూచించారు. ఏదైనా లింక్‌లు వస్తే వాటిని ఓపెన్ చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభరాణి, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో ఉన్న బస్టాండ్ లోకి ప్రతి బస్సు రావాలి

– డి యం సునీత



మోతె, ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక

బస్టాండ్‌లోకి ప్రతి బస్సు రావాలని సూర్యాపేట డిపో జనరల్ మేనేజర్ సునీత అన్నారు మండల కేంద్రంలో బస్టాండ్‌ను పరిశీలన చేసిన సమయంలో సూర్యాపేట నుంచి ఖమ్మం కు వెళుతున్న జె భీమ్ బస్సు డ్రైవర్ బస్టాండ్ లోకి రాకుండా నేరుగా బస్టాండ్ దాటి వెళుతుండగా గమనించిన డి యం సునీత డ్రైవర్‌ను కండక్టర్ ను బస్టాండ్ కు రాకుండ బయట నుంచి వెళ్ళి పోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించగా బస్సు జంపు అవుతుందని బస్సు వెనుక భాగం లో డైమేజ్ అవుతుందని డ్రైవర్ సమాధానం చెప్పగా సంతృప్తి చెందాకా పోవడంతో తప్పుడు కారణాలు చెప్పవద్దని ప్రతి ఒక్క బస్సు కచ్చితంగా బస్టాండ్ కు రావాల్సిందేనని ఆర్ టి సి నిబంధనలు తప్పకుండ పాటించి ప్రతి ఒక్కరికి బస్సులు అందుబాటులో ఉండాలి ప్రతి స్థాప్ దగ్గర బస్సులు నిలపాలని కోరారు మోతె మండల కేంద్రంలోని బస్టాప్ పూర్తి స్థాయిలో అమలులోకి వస్తుందని బస్టాండ్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమం లో సి ఏ ఐ జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాచాటాలి



భిక్కనూరు ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూర్ మండలం తిప్పాపూర్ గ్రామంలో రెడ్డి కళ్యాణ మండపంలో మండల బిజెపి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. త్వరలో జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని ఈసందర్భంగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, నీలం చిన్న రాజు, నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ



భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20

భీమారం సిద్దార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్, మహేష్ ల తండ్రి ఇటీవలే మరణించడంతో మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. వారితో బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు ఎం డీ రాజబోస్, ఉపసర్పంచ్ పరమేశ్వర్,మాజీ ఎంపిటిసి పల్లి అర్జున్, సురేష్, శేఖర్, తదితరులు వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## కౌన్సిలర్ ఆరిఫాఅబ్దుల్లా ఆధ్వర్యంలో చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కు సన్మానం

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 20:(తెలంగాణ పత్రిక):–



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్ గా చిలుకూరి సుధా బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన తదుపరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులకు మంత్రు లకు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞత తెలియజేసి వారిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ల ఇంటికి చైర్పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ మేరుగా వెళ్లి కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అందులో భాగంగా 36వ వార్డు కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఇంటికి వెళ్లి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష ల ప్రారంభమ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కౌన్సిలర్ హారీఫా అబ్దుల్లా ఆధ్వర్యంలో చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో షేక్ షాదుల్లా, రజాక్ హుస్సేన్, మస్తాన్, ఇమాయ్ భాషు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరునికి ఆహార భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరి పై ఉంది

– రాష్ట్రఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లాలో ఆహార భద్రత చట్టం ప్రతి పౌరునికి వర్తించే విధంగా అధికారులు తమ విధులను నిర్వర్తించాలని తెలంగాణరాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలో పాఠశాలలు అంగన్వాడి కేంద్రం ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు సాయంత్రం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆహార భద్రత చట్టం అమలు అంశంపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాము కామారెడ్డి జిల్లాకు రావడం మూడోసారి అని అయినా పద్ధతులు మారడం లేదని అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేయకపోవడం వల్ల అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని ఫలితంగా బాలురు ఆరోగ్యంగా ఎదగడానికి సరైన పౌష్టికాహారం లభించక కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డబ్బులు ప్రభుత్వం నిధులను భావితరాల పౌరులకు అందించడం మన బాధ్యత అని ఆయన అందర్నీ ఉద్దేశించి అన్నారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించినఆహార భద్రత చట్టం అమలై 13 సంవత్సరాలు గడుస్తున్న అధికారుల్లో మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఆసుపత్రులలో ప్రసూతిలు చేయడంలో రాష్ట్రంలోని ముందంజలో ఉన్నారని కానీ శిశువు గర్భంలోనే బలిష్టంగా ఉండేందుకు అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సరుకులు నాణ్యతగా ఉన్నాయా లేవా అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఇచ్చిన మెయిన్ ప్రకారం శాఖలు అందించడం లేదని తాము స్వయంగా పరిశీలించామని ఆయన అన్నారు. అంగన్వాడి అధికారులు సూపర్వైజర్లు సెంటర్లను సందర్శించడం లేదని అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపితే కచ్చితంగా అనుకున్న ఫలితాలు సాధిస్తామని ఆయన అన్నారు. అధికారులు ఒక కమిటీగా ఏర్పడి పాఠశాలలు అంగన్వాడి సెంటర్లు ఆస్పత్రులలో తనిఖీలు నిర్వహిస్తే ఎలాంటి పొరపాట్లు జరగకుండా భావిభారత పౌరులు పరిపుష్టిగా ఎదుగుతారని ఆయన సూచించారు. ఇప్పుడు సెక్షన్ అధికారులు విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ఆయన అన్నారు. తమ కమిటీ బృందం నాలుగో సారి వస్తామని తాము వచ్చే విషయం ఎవరికీ చెప్పకుండా ఆకస్మికంగా జిల్లాకు వచ్చి పాఠశాలలు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేస్తామని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వేదిక పై ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సభ్యులను జిల్లా కలెక్టర్ అధికారులు శాలువాలతో మన వంటలు బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ తో పాటు మరో ముగ్గురు మహిళా సభ్యులు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్ జిల్లా అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు దోమకొండ కు చెందిన శివ సాయి వినియోదారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సన్మానించిన మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి,ఫిబ్రవరి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మొక్కలు నాటడానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ దోమకొండలో ఫర్టిలైజర్ యూరియా సరిపోక పోవడం వలన దోమకొండకు ఎక్కువ మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో దోమకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి పేరిట బురిడీ కొట్టించి 26 లక్షల ఘరానా మోసం

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 20

దమ్మపేట మండలంలో పాత చీపురుగూడెం, కొత్తూరు గ్రామాలకు చెందిన పలువురు బాధితులు ఫోన్ లకు వచ్చిన లింకుల ఓపెన్ చేసి వారి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులను పోగొట్టుకొని మోసపోయారు. అధిక లాభాల ఆశచూపి సైబర్ నేరగాళ్లు 26 లక్షల రూపాయలు దోచుకున్న ఘటన శుక్రవారం వెలుగుచూసింది. బాధితుల ఫిర్యాదుతో సైబర్ పోర్టల్లో కేసు నమోదైంది. ఈ సందర్భంగా సీఐ నాగరాజు, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ లకు వచ్చే లింకులు, ఏపీకే ఫైళ్లను నమ్మి వాటిని ఫోన్ లలో ఓపెన్ చేయవద్దు అన్నారు, సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి నగదు పెట్టుబడి పెట్టండి ఎక్కువ మొత్తంలో లాభాలు పొందండి అని నమ్మించి మోసగిస్తారు అని ప్రజలను హెచ్చరించారు.

## ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

కోదాడ : ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన పసుపులేటి నాగరాజు తండ్రి లక్ష్మయ్య వయసు (23) సంవత్సరాలు కులం చాకలి వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ అనే వ్యక్తి ఇట్టి వద్ద తన తండ్రి తోటి గడ్డి మిషన్ కొనిపెట్టమనగా తండ్రి ట్రాక్టర్ కొని అప్పులైనాయి. గడ్డి మిషన్ వద్దు అనగా నాగరాజు ఇంటి నుండి బయటికి వెళ్లి ఎలుకల మందు త్రాగగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా అక్కడ సీరియస్ గా ఉన్నదన్నగా అక్కడ నుండి ఖమ్మంలోని సాయిరాం హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ నిన్నటి వరకు చికిత్స పొంది శుక్రవారం మరణించాడు. మృతుడు తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## కుటుంబ సమస్యల వల్ల ఫ్యాన్‌కు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య.

కోదాడ : ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)



కుటుంబ సమస్యల వల్ల ఫ్యాన్ కు ఉరివేసుకుని కుక్కల కృష్ణ తండ్రి వెంకట రత్నం, వయస్సు(39) సంవత్సరములు, కులం యస్ సి మాదిగ, వృత్తి; కూలి నివాసం గణేశ్ నగర్, కోదాడ టౌన్, అనంతగిరి మండలం లక్కవరం గ్రామము, కోదాడ మండలం అను వ్యక్తి కుటుంబ సమస్యల వల్ల తన కిరాయి ఇంటిలో గణేశ్ నగర్, కోదాడ టౌన్ లో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయినాడని, మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఒక బాబు ఒక పాప ఉన్నారు. అతని అక్క గొల్లపూడి కుమారి భర్త సైదులు నివాసం కిష్టాపురం గ్రామము, చింతల పాలెం మండలం అను ఆమె ఫిర్యాదు చేయగా కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో కే. శివ శంకర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కోదాడ టౌన్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## జహీరాబాద్‌లో తల్లి, కూతురు అదృశ్యం



తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి), ఫిబ్రవరి 20

జహీరాబాద్ లోని గాంధీనగర్ తల్లి కూతురు అదృశ్యం అయిన సంఘటన వారి కుటుంబ సభ్యులలో ఎంతో ఆందోళన వ్యక్తం చేసారు. గాంధీనగర్ లో నివాసం ఉంటున్న శాంతమ్మ,తన కుమార్తె అయిన అంబిక(03సం) ఈ నెల 15వ తేదీన తన కుమార్తె తో అదృశ్యం అయినట్టు వారి యొక్క కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం గత 6 రోజుల క్రితం గాంధీనగర్ లోని తమ ఇంటి నుండి వెళ్ళిపోగా, చుట్టూ ప్రక్క వారి బంధువులకు,స్నేహితులకు, తెలిసిన వారికి ఫోన్ చేసి అడగగా ఆచూకీ తెలియక పోవడం వలన వారు సంబందించిన జహీరాబాద్ లోని టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి జరిగిన విషయాన్నీ తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన విషయం పై జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు ఈ ఘటన పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ధర్యాప్తు చేపట్టాము అని తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసిన నలుగురి అరెస్ట్

– విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20




లావోస్ దేశంలో సైబర్ ఉద్యోగాల పేరుతో యువతను అక్రమంగా తరలించి మోసాలకు పాల్పడిన నలుగురిని అరెస్ట్ చేసి వారి నుండి నాలుగు సెల్ ఫోన్లు,కీలక పత్రాలు,పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని, బలవంతంగా సైబర్ మోసాలు చేయించిన వారిని అరెస్ట్ చేసిన పోలీసులు. విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. ఇస్లావత్ విజయేందర్ ఒబులుపూర్ తండా,మల్లాపూర్ మండలం. మీసాల రాజశేఖర్ పెంబట్ల గ్రామం, సారంగాపూర్ మండలం. దండుగుల కళ్యాణ్,రమేష్ ఒడ్డెర కాలనీ, రంగపేట గ్రామం. శ్యామ్ రావు రాజశేఖర్ ధర్మపురి. రాజు వైజాగ్,ప్రస్తుతం లావోస్‌లో ఉన్నాడు.